జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.



సంపుటి 15 సంచిక 324 విశాఖపట్నం | శనివారం 22 జులై 2023 | 8 పేజీలు | వెల : 5.00




# ఆసక్తిగా మారిన రాజకీయ పొత్తులు..

## క్లారిటీ వచ్చేది ఇంకెన్నడు.?

ఎన్డీయే సమావేశానికి జనసేన చీఫ్ పవన్‌కళ్యాణ్ హాజరు కావడం, ఆతర్వాత అమిత్‌షాతో, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డాలతో సమావేశాలు ఏపీ పాలిటిక్స్‌లో తీవ్ర చర్చకు దారితీశాయి. వచ్చే ఎన్నికల్లో పొత్తులు ఏరకంగా ఉండబోతాయన్నదానిపై పెద్ద ఎత్తున ఊహాగానాలు వెలువడుతున్నాయి. జనసేన–బీజేపీ కూటమిగా ముందుకు వెళ్లాలన్న అభిప్రాయాన్ని బీజేపీ అధిష్టానం పలుమార్లు వ్యక్తంచేసినప్పటికీ, టీడీపీని కలుపుకోవాలన్న సంకేతాన్ని పవన్‌కళ్యాణ్ మరోసారి వ్యక్తంచేసినట్టు ఢిల్లీవర్గాలు అంటున్నాయి. మరికొంతకాలం ఆగితే తప్ప ఈ విషయంలో స్పష్టత వచ్చే అవకాశాలు కనిపించడంలేదు.బెంగళూరులో ఇండియా కూటమి, ఢిల్లీలో ఎన్డీయే కూటమి సమావేశాలు దేశరాజకీయాల్లో ఎన్నికల వేడిని మరింత పెంచాయి. ఈ రెండు సమావేశాలు నేపథ్యంలో ఏపీలో కూడా రాజకీయ చర్చలు తీవ్రంగానే సాగాయి. పాత్రమిత్రులను బీజేపీ కలుపుకుంటుందని, అందులో భాగంగా టీడీపీకి కూడా ఆహ్వానం ఉంటుందని జాతీయ మీడియాలో సైతం కథనాలు వచ్చాయి. ఈలోగా కేంద్రమంత్రి నారాయణస్వామి చేసిన వ్యాఖ్యలు కూడా దీనికి బలాన్నిచ్చాయి. కాని, ఈ కామెంట్లను చంద్రబాబు సీరియస్‌గా తీసుకోలేదు. ఇలాంటి వాటిని పరిగణలోకి తీసుకుని, వెంపర్లాడే ధోరణలో తాము లేముఅన్నట్టుగా చంద్రబాబు కామెంట్స్ చేశాఉ . ఎన్డీయే సమావేశానికి టీడీపీకి ఆహ్వానం లేదనే అంశాన్ని పరోక్షంగా చంద్రబాబు ఖరారు చేశారు. ఇదే సమయంలో పవన్‌కళ్యాణ్‌కు అధికారికంగా ఆహ్వానం అందడం, ఆయణ హాజరుకావడం సహజంగానే ఆసక్తిని రేకెత్తించింది.ఢిల్లీ చేరుకోగానే పవన్‌కళ్యాణ్ పలు జాతీయ మీడియాతో మాట్లాడారు. అక్కడకూడా ఆయన సీఎం జగన్‌పైనే తాన బాణాలు ఎక్కుపెట్టారు. రాష్ట్ర ప్రభుత్వం తీరు, అవినీతి, డేటా చౌర్యం గురించి ఆరోపణలు చేస్తూ, బీజేపీ–జనసేన–టీడీపీ కలిసి పోటీకి దిగాలన్న ఆశాభావాన్ని వ్యక్తంచేయడంతో ఎన్డీయే తరఫు సమావేశానికి దళారీగా వెళ్లారంటూ వైసీపీ విమర్శలు చేసింది. ఎన్డీయే వేదికగా పవన్‌కళ్యాణ్ ఏం మాట్లాడారన్న ఆసక్తి కంటే ఆ తర్వాత అమిత్‌షాతో, జేపీ నడ్డాలతో ఏం మాట్లాడారు? అన్నదానిపైనే రాష్ట్రంలో చర్చ నడిచింది. ఢిల్లీ వర్గాలు అందించిన సమాచారం ప్రకారం రెండు పార్టీలు కలిసే పోటీకి వెళ్లాలన్న విషయాన్ని బీజేపీ అధిష్టానం మరోసారి చెప్పినప్పటికీ, టీడీపీని కూడా కలుపుకు వెళ్లాలన్న అభిప్రాయాన్ని పవన్‌వ్యక్తంచేసినట్టుగా వారు చెప్తున్నారు. అయితే దీనిపై అధికారికంగా పవన్‌కళ్యాణ్‌గాని, జనసేనగాని ఎలాంటి ప్రకటన చేయలేదు. ఈ పరిణామాలు చూసిన ఒక సీనియర్ జర్నలిస్టు.. ఆసక్తికర కామెంట్ చేశారు. చంద్రబాబుకు రాజకీయంగా పవన్ ఒక తప్పనిసరి అవసరంగా మారారని ఆయన అన్నారు. మరోవైపు టీడీపీ శిబిరం కూడా వ్యవహారంపై మౌనంగానే ఉంది. డేటా చౌర్యం ఆరోపణలను ఆపార్టీ పెద్దగా భుజానికి ఎత్తుకున్నట్టు కనిపించడం లేదు. ఇటు బెంగళూరులో ఇండియా సమావేశంపైన కాని, అటు ఢిల్లీలో ఎన్డీయే సమావేశం గురించి కాని ఎలాంటి రెస్పాన్సూ ఆపార్టీ నుంచి లేదు. టీడీపీ రాజకీయ గమనంలో ఇంత తటస్థత ఎప్పుడూ లేదనే చెప్పాలి. తాను రాష్ట్రానికే పరిమితం, కేంద్రస్థాయిలో అంశాలవారీగానే ఆలోచిస్తాం అని తొలినాటినుంచీ వైయస్. జగన్ స్పష్టంచేస్తుండడంతో తాను నిర్ణయించుకున్న దారిలోనే ఆయన నడుస్తున్నారని చెప్పొచ్చు. చిరకు ఏపీలో పొత్తుల విషయం టి–20 క్రికెట్‌లో సూపర్ ఓవర్ ఉత్కంఠ దశకు చేరినా ఆశ్చర్యపోనక్కర్లేదు.

# నేతన్న నేస్తం నిధులు జమ

## సంస్కారం ఉన్న ఏ ఒక్కరూ వలంటీర్లను అవమానించరు: జగన్



తిరుపతి: మంచి చేస్తున్న వ్యవస్థలను, మంచి చేసే మనుషులనూ సంస్కారం ఉన్న ఎవరూ విమర్శించరని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి వ్యాఖ్యానించారు. వలంటీర్లపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు సీఎం జగన్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.ఇవాళ తిరుపతి వెంకటగిరిలో నేతన్న నేస్తం నిధుల జమ కార్యక్రమంలో సీఎం జగన్ ప్రసంగిస్తూ.. వలంటీర్ వ్యవస్థపై పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలతో పాటు ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడుపైనా తీవ్రస్థాయిలో జమెత్తారు.వలంటీర్లు రాష్ట్రంలోని ప్రతి గడపకు సేవలందిస్తున్నారు. ఎండ, వాన, వరదలను లెక్క చేయకుండా పని చేస్తున్నారు. ఉదయాన్నే తలుపు తట్టి మంచి చెడులు అడిగే వాళ్లు. అవినీతి, వివక్ష తెలియని మంచివాళు . వలంటీర్లు, వాళ్లంతా మన గ్రామం పిల్లలే.. మన వాళ్లే, అలాంటి వాళ్లపై అన్యాయంగా బురద జల్లుతున్నారు. సంస్కారం ఉన్న ఏ ఒక్కరూ వలంటీర్లను అవమానించరు అని సీఎం జగన్ ఉద్ఘాటించారు.వలంటీర్లపై తప్పుడు మాటలకు స్క్రిప్ట్ రామోజీరావుది. నిర్మాత చంద్రబాబైతే.. నటన, మాటలు అన్నీ కూడా దత్తపుత్రుడివే. వలంటీర్లు స్త్రీలను లోబర్చుకుంటారని, ట్రాఫికింగ్ చేస్తున్నారని, మహిళలను ఎక్కడికో పంపిస్తున్నారని నిసిగ్గుగా ఒకరంటున్నారు. వలంటీర్లలో 60 శాతం మహిళలే ఉన్నారు. పైగా. సిగ్గులేకుండా ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీక్లలు ఆ రాతలను ప్రచురిస్తున్నాయి. చంద్రబాబు నాయుడు, ఆయన దత్తపుత్రుడు, సొంత మత్తుడు, బావమర్ది క్యారెక్టర్ ఎలాంటిదో అందరినీ తెలుసు. యూట్యూబ్లో చూస్తే ఒకరు "అమ్మాయిలతో డ్యాన్సులు చేస్తూ, స్విమ్మింగ్పూల్లో అమ్మాయిలతో కనిపిస్తాడు". మరొకరు "అమ్మాయి కనిపిస్తే ముద్దులు పెట్టాలి.. కడుపైనా చేయాలి" అంటారు. ఇండొకరు "టీవీ షోకి వెళ్లి.. బావా మీరు సినిమాల్లో చేశారు.. నేను నిజంగా చేశాను". అంటాడు.

# లోక్ సభను కుదిపేసిన మణిపూర్ అంశం

## సోమవారానికి సభ వాయిదా



ఢిల్లీ: పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వాడీవేడిగా జరుగుతున్నాయి. రెండో రోజు కూడా మణిపూర్ అంశం పై ప్రతిపక్షాల నినాదాలతో ఉభయ సభలు దద్దరిల్లాయి. మణిపూర్ లో ఇద్దరు మహిళల్ని నగ్నంగా ఊరేగించిన ఘటనతోపాటు.. ఆ రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై చర్చించాలంటూ విపక్షాలు పట్టుబడటంతో గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో లోక్ సభ సోమవారానికి వాయిదా పడింది.ఉదయం 11 గంటలు లోక్ సభ ప్రారంభం కాగానే.. మణిపూర్ అంశంపై చర్చించాలంటూ విపక్షాలు డిమాండ్ చేశాయి. వెల్ లోకి దూసుకెళ్లి నిరసనకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో ఈ అంశంపై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా సభలో ప్రకటన చేస్తారని స్పీకర్ ఓం బిర్లా ఎంత చెప్పినా విపక్షాలు వినిపించుకోలేదు. ప్రధాని సమాధానం చెప్పాలని డిమాండ్ చేశాయి. దీంతో సభలో గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో లోక్ సభ ను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేస్తూ స్పీకర్ ప్రకటించారు. తిరిగి లోక్ సభ ప్రారంభమైనప్పటికీ ప్రతిపక్ష సభ్యులు శాంతిచకపోవడంతో సభను సోమవారానికి వాయిదా వేస్తూ స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు.

# సోలార్ ఫ్యాక్టరీలో కూలిన టన్నెల్

## ఇద్దరు దుర్మరణం



నంద్యాల : సోలార్ పరిశ్రమలో శుక్రవారం ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. పాణ్యం ఫ్యాక్టరీ లో టన్నెల్ కూలి ఇద్దరి మృతి చెందారు. టన్నెల్లో మట్టిపెళ్లలు విరిగిపడ్డాయి. దీంతో స్పాట్లోనే ఇద్దరు కార్మికులు అక్కడికక్కడే మృతి చెందారు. దీంతో ఆగ్రహం చెందిన కార్మికులు వాహనాల అద్దాలను ధ్వంసం చేశారు. ఫ్యాక్టరీలో విధ్వంసానికి దిగారు.ఫ్యాక్టరీ ముందు కార్మికులు ధర్నాకు దిగారు.. పోలీసులు రంగ ప్రవేశం చేసి కార్మికులను శాంతిపజేశారు.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వివేకా హత్య కేసులో అవినాష్, భాస్కరరెడ్డి కుట్రదారులే: సిబిఐ



హైదరాబాద్ : మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకు వైసీపీ ఎంపీ అవినాశ్ రెడ్డి, ఆయన తండ్రి భాస్కర్ రెడ్డిలు కుట్ర చేశారని సీబీఐ తెలిపింది. ఈ మేరకు సీబీఐ కోర్టుకు సమర్పించిన చార్జిషీట్లో పేర్కొంది. కుట్ర, హత్య సాక్ష్యాల చెరిపివేతను కోర్టుకు వివరించింది. గూగుల్ టేక్ అవుట్, ఫోన్ల లొకేషన్ డేటాలు, ఫొటోలను కోర్టుకు సమర్పించింది. వివేకా హత్య కేసు దర్యాప్తు కొనసాగుతోందని చెప్పింది. వివేకా పీఏ కృష్ణారెడ్డిపై అనుమానాలు ఉన్నప్పటికీ తగిన ఆధారాలు లభించలేదని తెలిపింది. సాక్ష్యాల చెరిపివేత సమయంలో అక్కడ మనోహర్ రెడ్డి ఉన్నప్పటికీ ఆయన ప్రమేయంపై నిర్ధారణ కాలేదని చెప్పింది. వివేకా ఇంట్లో వైఫై రూటర్లకు కనెక్ట్ అయిన వారి వివరాలు సేకరిస్తున్నామని వివరాలు ఇవ్వాలని అధికారులను కోరామని తెలిపింది. వివేకా రాసిన లేఖపై నిన్ హైడ్రిన్ పరీక్ష నివేదిక రావాలని చెప్పింది. పలు మొబైల్ ఫోన్ల ఫోరెన్సిక్ రిపోర్టులు త్రివేండ్రం సీడాక్ నుంచి రావాల్సి ఉందని తెలిపింది. విచారణ పలు దశలలో కొనసాగుతున్నదని వివరించింది..

# డేటా ఎక్కడికి వెళుతున్నది జగన్..?

## మళ్లీ నిలదీసిన పవన్ కల్యాణ్



అమరావతి : వాలంటీర్ల వ్యవస్థపై జనసేన అధినేత వెనక్కి తగ్గడం లేదు. ఏపీ ప్రభుత్వం తనపై కేసులు నమోదు చేస్తున్నా.. తన ప్రశ్నలను మాత్రం ఆపడం లేదు. తనపై ఏపీ సీఎం జగన్ తీవ్ర విమర్శలు చేసిన కొన్ని నిమిషాల్లోనే ఆయన స్పందించారు. ట్విట్టర్ వేదికగా ప్రశ్నల వర్షం కురిపించారు. పౌరుల డేటా సేకరణపై వైసీపీ ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు."పౌరుల డేటా సేకరణపై వైసీపీ ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి. వాలంటీర్ల బాస్ ఎవరు? ప్రైవేట్ డేటాను సేకరించడానికి వారికి ఎవరు సూచనలు ఇస్తారు? వాలంటీర్ల వ్యవస్థ ప్రైవేట్ కంపెనీ అయితే, దానికి అధిపతి ఎవరు? లేదా అది ఏపీ ప్రభుత్వమైతే డేటా సేకరించమని ఎవరు ఆదేశించారు? అది చీఫ్ సెక్రటరీనా? సీఎంనా? కలెక్టరా? ఎమ్మెల్యేనా? ఎవరు?" అని నిలదీశారు. ప్రధానమమంత్రి కార్యాలయం, కేంద్ర హెూం మంత్రి కార్యాలయాన్ని పవన్ ట్యాగ్ చేశారు.మరోవైపు 'జనసేన శతఘ్ని' టీమ్ షేర్ చేసిన ట్వీట్‌ను పవన్ రీట్వీట్ చేశారు. "ఏ ప్రభుత్వ శాఖకు చెందని వాలంటీర్లు సేకరిస్తున్న డేటాపై ప్రజల్లో మొదలైన వ్యతిరేకత. డేటా లీకేజీ అంశంపై పవన్ కల్యాణ్ నిజాలు బయటపెట్టడంతో ప్రశ్నించడం మొదలుపెట్టిన ప్రజలు. త్వరలో రాష్ట్రమంతా ఉద్యమంలా ప్రజలు వైసీపీపై తిరుగుబాటు మొదలు పెడతారు. సిద్ధంగా ఉండు జగన్" అని అందులో పేర్కొన్నారు. ఓ వాలంటీర్‌ను ఒకరు నిలదీస్తున్న వీడియోను తమ ట్వీట్‌కు శతఘ్ని టీమ్ జత చేసింది




## స్కూల్ రోడ్డు అవస్థలు వర్ణనాతీతం



నూజివీడు, జూలై 21, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు పట్టణంలోని గాంధీనగర్ అప్పారావుపేట స్కూలు రోడ్డు పూర్తిగా మురుగు, బురదతో నిండి ఉండడం, డ్రైనేజీలలో చెత్త పేరుకుపోవడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న ఈ రోడ్డులో వాహనాలే కాదు కనీసం పాదచారులు వెళ్లేందుకు కూడా సర్కస్ ఫీట్లు తప్పడం లేదు. ఎన్నోసార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్లలోంచి బయటకు రావాలన్నా, బయట నుండి ఇళ్లకు వెళ్లాలన్న నిత్యం నరకమే కనిపిస్తోందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుపై పేరుకుపోయిన మురుగు, బురద, డ్రైనేజీలలోని చెత్తాచెదారం తొలగించాలని కోరుతున్నారు.

## నూజివీడులో కలకలం రేపుతున్న బ్యానర్ల కత్తిరింపు



నూజివీడు, జూలై 21, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు పట్టణంలోని పెద్ద గాంధీ బొమ్మ సెంటర్ వద్ద అర్ధరాత్రి వేళ బ్యానర్లు చించారని వైసీపీ యువనేత ఎర్రం శెట్టి రవితేజ, తెలుగుదేశం పార్టీ నూజివీడు నియోజకవర్గ సీనియర్ నేత యనమదల సత్యనారాయణ (నాని) ఆవేదన వ్యక్తం చేశారు. నూజివీడులో వారు శుక్రవారం మాట్లాడుతూ కొందరు అసాంఘిక శక్తులు విజృంభించి ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. మునుపెన్నడూ నూజివీడులో ఇలాంటి సంస్కృతి లేదని, ఇటీవల కాలంలోనే విష సంస్కృతి పెచ్చు మీరిపోయిందని వాపోయారు. ఇలాంటి అసాంఘిక శక్తులను అదుపు చేసేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఈ మేరకు పోలీసు ఉన్నతాధికారులకు, రెవెన్యూ, మున్సిపల్ శాఖ అధికారులకు అసాంఘిక శక్తులపై ఫిర్యాదు చేయనున్నట్లు వివరించారు. బ్యానర్ల రాజకీయం ఎటువైపు దారితీస్తుందోనని రాజకీయ విశ్లేషకులు, ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. దీనిపై తక్షణమే స్థానిక శాసనసభ్యులు మేక వెంకట ప్రతాప్ అప్పారావు స్పందించి, సమస్య పరిష్కారం దిశగా కృషి చేయాలని కోరుతున్నారు. నూజివీడు పట్టణం మరియు నియోజకవర్గం ఎప్పుడు ప్రశాంతమైన వాతావరణంలో కొనసాగుతుందని, ఏ విధమైన ఉద్రిక్త పరిస్థితులు ఎదురుకాకుండా చూడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

## మహాశక్తి పథకం ఆడబిడ్డకు నిధి



గోకవరం జులై 21 ప్రజా పాలన: మండల కేంద్రమైన గోకవరం సంజీవ్ నగర్ లో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం చేపట్టిన తెలుగుదేశం నాయకులు. నాయకులు ప్రతి ఇంటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఐదు కోట్ల ఆంధ్రులకి మేలు జరిగే విధంగా మేనిఫెస్టో విడుదల చేశారని ఈ మేనిఫెస్టో తో భవిష్యత్తుకి గ్యారెంటీ ఏర్పడుతుందని నాయకులు తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన స్త్రీకి 59 సంవత్సరాలు వచ్చేవరకు ఆడబిడ్డ నిధి కింద ప్రతినెల 1500 రూపాయలు ఇవ్వబడునని తెలిపారు. ఈ పథకంతో ప్రతి ఆడబిడ్డకు ఎంతో మేలు చేకూరుతుందని నాయకులు ప్రజలకు వివరించారు. జగన్మోహన్ రెడ్డి పరిపాలన లో ఆడబిడ్డ కు రక్షణ కరువైందని, సైకో గ్యాంగ్ లు రెచ్చిపోయి విచ్చలవిడి తనంగా స్త్రీలపై దాడులు చేస్తున్నారని నాయకులు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిననాటి నుండి రాష్ట్రంలో విచ్చలవిడతనంగా గంజాయిని యదేచ్ఛగా తరలించి యువత జీవితాలను నాశనం చేసిన పాపం వైసిపి కే దక్కుతుందని నాయకులు అన్నారు. ఇప్పటికైనా ప్రజల మేల్కొని ఈ ప్రభుత్వాన్ని గద్దె దించాలని టీడీపీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోతెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్ సి సెల్ ఉపాధ్యక్షులు ఈది అశోక్,మాజీ ఎంపీటీసీ పులపర్తి. బుజ్జి,మండల తెలుగు యువత అధ్యక్షులు గుండా శివ ప్రసాద్,మండల టీడీపీ మీడియా కో ఆర్డినేటర్ కొంగరపు రాజు,చోడిశెట్టి గోపినాధ్,బూత్ ఇంచార్జ్ చీకట్ల రాజు,మెప్పిల్లి జయరాజు,మోటపర్తి ఆనంద్, ట్రేడ్ యూనియన్ ప్రెసిడెంట్ చింతాటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గోకవరం ప్రభుత్వ ఆసుపత్రిలో రికార్డులను తనిఖీ చేసిన జాతీయ ఆరోగ్య మిషన్



గోకవరం జులై 21 ప్రజా పాలన: జాతీయ ఆరోగ్య మిషన్ జనాభా పరిశోధన మానిటరింగ్ అధికారులు డా రాజేష్ జే.నాయర్, డా. ఎం సి మాథ్యూస్ గోకవరం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించడం జరిగిందని జిల్లా ఏరియా ఆసుపత్రులు కోఆర్డినేటర్ డా. ఎన్.సనత్ కుమారి పేర్కొన్నారు.శుక్రవారం గోకవరం లో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను జనాభా పరిశోధన బృంద సభ్యులు సందర్శించారు.ఈ సందర్భంగా డా. ఎన్. సనత్ కుమారి మాట్లాడుతూ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు సంబంధించి బృంద సభ్యులు ఏప్రిల్ 2022 సంవత్సరం నుంచి మార్చి 2023 వరకు హెచ్ఎంఐఎస్ నివేదికలు, ల్యాబ్ రిపోర్టులు, ఆయుష్ రికార్డులను తనిఖీ చేయడం జరిగిందన్నారు. అనంతరం వార్డులోని రోగులతో మాట్లాడుతూ ఆసుపత్రి ద్వారా అందుతున్న వైద్య సేవలు పై రోగులతో సంభాషించారన్నారు.అదేవిధంగా జె ఎస్ ఎస్ కె , జె ఎస్ వై నిధులు, ఆరోగ్యశ్రీ బడ్జెట్‌కు సంబంధించి డెలివరీ నివేదికలు మరియు ఎన్ఆర్ హెచ్ ఎంనిధులకు సంబంధించి ఖర్చులు విధానాన్ని పరిశీలించి ధృవీకరించారు. ఫార్మసీ, లేబొరేటరీ, లేబర్ రూమ్, ఆపరేషన్ థియేటర్‌లను సందర్శించి సంబంధిత సిబ్బందితో మాట్లాడి ఎన్ సి డి ఎన్ బి ఎస్ యు నివేదికలు, ఎం ఎస్ ఎస్ ఆన్లైన్ డేటా ఎంట్రీ విధానం పరిశీలించారన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఆసుపత్రి లో ఎక్కువగా డెలివరీ లు, సర్జరీలు ద్వారా వైద్య సేవలు అందిస్తున్నందుకు వైద్యులను వైద్య సిబ్బందిని అభినందించారని డా. సనత్ కుమారి పేర్కొన్నారు.

## జగనన్న సురక్ష పేదలకు వరం

**రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు**



విజయవాడ ప్రజా పాలన ప్రతినిధి : అర్హత కలిగి ప్రభుత్వ పథకాలు అందని నిరుపేదలకు జగనన్న సురక్ష కార్యక్రమం ఓ వరమని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 61 వ డివిజన్ శాంతినగర్లో శుక్రవారం జరిగిన జగనన్న సురక్ష శిబిరంలో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఉమ్మడి రమాదేవి వెంకట్రావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సేవలు, పథకాలు అందించడమే లక్ష్యంగా కొనసాగుతున్న జగనన్న సురక్ష కార్యక్రమం పట్ల ప్రజల్లో ఆనందం వ్యక్తం అవుతోందని మల్లాది విష్ణు అన్నారు. ప్రజల అవసరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ తదనుగుణంగా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో మార్పు లు తీసుకొస్తున్నారని చెప్పారు. సురక్ష శిబిరాలలో వివిధ శాఖలు జారీ చేసే 11 రకాల ధ్రువీకరణ పత్రాలను ఎటువంటి యూజర్ చార్జీలు లేకుండా అక్కడికక్కడే అందిస్తున్నట్లు వెల్లడించారు. పాఠశాలలు, కాలేజీలు ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని మల్లాది విష్ణు అన్నారు. 61 డివిజన్లలో 827 మందికి కుల., 928 మందికి ఆదాయ., 7 మందికి బియ్యం కార్డులతో పాటు వివిధ రకాల సేవల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు 2,176 సర్టిఫికెట్లను ఉచితంగా అందజేస్తున్నట్లు చెప్పారు. గత చంద్రబాబు పాలనలో డివిజన్లో జరిగిన అభివృద్ధి శూన్యమని మల్లాది విష్ణు ఆరోపించారు. గాళ్ల వెంకయ్య కాలనీ, ఎలక్ట్రిసిటీ కాలనీ వాసులకు కనీస సౌకర్యాలు కల్పించడంలోనూ ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. కానీ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజల అవసరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ తదనుగుణంగా మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్లు వెల్లడించారు. పాయకాపురం చెరువు పార్కును రూ. 3.71 కోట్లతో ఆహ్లాదకరంగా తీర్చిదిద్ది ప్రారంభించుకున్నట్లు వెల్లడించారు. రాబోయే రోజులలో ఈ అభివృద్ధి ఇదే విధంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. అలాగే దేవినేని గాంధీపురం వాసులు దశాబ్ధాలుగా ఎదుర్కొంటున్న ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ సమస్యను పరిష్కరించి 150 గజాల లోపు ఇళ్లకు త్వరలో రెగ్యులరైజ్డ్ పట్టాలు అందజేస్తామని మల్లాది విష్ణు స్పష్టం చేశారు. కార్యక్రమంలో పీఓయూసీడీ శకుంతల, నార్త్ ఎమ్మార్వో మాధురి, అసిస్టెంట్ కమిషనర్ -2 అనసూయ, స్పెషల్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విధ్యుత్, ఇంజనీరింగ్ సమన్వయంతో శ్రీనివాస సేతు పనులు పూర్తి చేయండి: కమిషనర్ హరిత ఐఏఎస్

తిరుపతి: (ప్రజాపాలన ప్రతినిధి. )ఏపి ఎస్పిడిసిఎల్ విధ్యుత్ సిబ్బంది, మునిసిపల్ ఇంజనీరింగ్ సిబ్బంది సమన్వయంతో కలిసి శ్రీనివాస సేతు తుది దశ పనులను పూర్తి చేయాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్, తిరుపతి స్మార్ట్ సిటీ ప్రాజెక్టు సిఈఓ ఎం.డి హరిత ఐఏఎస్ అధికారులకు సూచనలు జారీ చేసారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాంబర్లో గురువారం సాయంత్రం ఏపి ఎస్పిడిసిఎల్ విధ్యుత్ అధికారులతో, మునిసిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన కమిషనర్ హరిత ఐఏఎస్ మాట్లాడుతూ ఈ నెలాఖరు నాటికి శ్రీనివాస సేతు తుది దశ పనులను పూర్తి చేయాలని, ఇప్పటికే మూడు దశలుగా శ్రీనివాస సేతు పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని గుర్తు చేస్తూ, అదేవిధంగా తుది దశ పనులు రైల్వే వంతెన దగ్గర పూర్తి చేయడము, బ్రిడ్జ్ పై విధ్యుత్, అదేవిధంగా శ్రీనివాస సేతు పనుల జరిగే ముఖ్యమైన పది ప్రాంతాల వద్ద పుట్ పాత్ పనులు చేపట్టెటప్పుడు విధ్యుత్ లైన్లు డ్యామేజ్ అవ్వకుండా ఏపి ఎస్పిడిసియల్ విధ్యుత్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని విధ్యుత్ సిబ్బంది మూడు షిప్టులు వంతున 24 గంటలు పని చేసేలా చూడాలన్నారు. పుట్ పాతులు నిర్మించేటప్పుడు విధ్యుత్ కు ఎలాంటి అంతరాయం రాకుండా అధికారులు పర్యవేక్షించాలన్నారు. విధ్యుత్ అధికారులు, మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారులు ప్రతిరోజు నిరంతరం పర్యవేక్షిస్తూ పనులను వేగవంతం చేయించాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్, తిరుపతి స్మార్ట్ సిటీ సిఈఓ %ఉ% ఎం.డి హరిత ఐఏఎస్ ఆదేశాలు జారీ చేసారు. ఈ సమీక్షా సమావేశంలో ఎపి ఎస్పిడిసిఎల్ ఎస్.ఈ కృష్ణారెడ్డి, మునిసిపల్ కార్పొరేషన్ ఎస్.ఈ మోహన్, ఎంఈ చంద్రశేఖర్, స్మార్ట్ సిటీ జి.ఎం చంద్రమౌళీ, ఆప్కాన్ సంస్థ ప్రతినిధి రంగస్వామి, విధ్యుత్, ఇంజనీరింగ్ డిఈలు, ఈఈలు పాల్గొన్నారు.

## "జగనన్న సురక్షా ప్రోగ్రాం"

నందిగామ (ప్రజాపాలన ప్రతినిధి. )పట్టణ పరిధిలో ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకముగా చేపట్టిన "జగనన్న సురక్షా ప్రోగ్రాం" నకు సంబంధించి నందిగామ పురపాలకసంఘ పరిధిలోని 08 వ సచివాలయము నందు మునిసిపల్ కమిషనర్ జయరాం ఆధ్వర్యంలో జగనన్న సురక్ష క్యాంపు ఏర్పాటు చేయుట జరిగినది. ముఖ్య అతిధిగా విచ్చేసిన శాసనమండలి సభ్యులు డాఎమొండితోక అరుణ్ కుమార్ గారు మాట్లాడుతూ "జగనన్న సురక్షా" ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం అన్ని వర్గాల వారికి మేలు చేయాలని లక్ష్యంతో సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుంది అని తెలిపారు. మీ ఇంటి ముందుకే వచ్చి ఉచితంగా కావాల్సిన ధృవీకరణ అందిచడం జరుగుచున్నది అని, ప్రజల సమస్యలు, ఫిర్యాదులు స్థానికంగానే సత్వరంగా పరిష్కరించేందుకే గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది అని చెప్పారు. సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటి వద్దకే వచ్చి ప్రజల నుండి అర్జీలు తీసుకొని, వారికి అవసరమైన సర్టిఫికెట్లు ఎటువంటి రుసుము లేకుండా జారీ చేయడం జరుగుతుంది అని తెలిపారు. సదరు సచివాలయ పరిధిలోని ప్రజలు నమోదు చేసిన 2775 సర్వీసులకు గాను 2150 సర్టిఫికెట్స్ లబ్దిదారులకు శాసన మండలి సభ్యులు వారి చేతులు మీదుగా పంపిణి చేయుట జరిగినది. ఆదాయ, జనన, మరణ, వివాహ సహా 11 రకాల ధ్రువీకరణ పత్రాలను ఈ కార్యక్రమం ద్వారా జారీ చేయటం జరుగుతుంది అని తెలిపారు. సదరు జగనన్న సురక్షా క్యాంపు నందు యార్డు చైర్మన్ మస్తాన్ మరియు వైస్ చైర్ పర్సన్ ఓర్సు లక్ష్మి కౌన్సిలర్లు అచ్చి దివ్యా పాకాలపాటి కిరణ్ బాపట్ల సాంబయ్య కో ఆప్షన్ సభ్యులు దాసు జాఫర్ మునిసిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ %జీ%.ఫణి శ్రీనివాస్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఝాన్సీ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, నాయకులు పాల్గొన్నారు.

## శనివారం (22-07-23) ప్రత్యేక ప్రసంగాలు: సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు



విజయవాడ, ప్రజా పాలన ప్రతినిధి జూలై.21 :సి.ఆర్. మీడియా అకాడమీ ఆధ్వర్యం లో "డిప్లొమా ఇన్ జర్నలిజం" కోర్సు విద్యార్థులతో పాటు, రాష్ట్రం లోని వర్కింగ్ జర్నలిస్టులకు నిర్వహిస్తోన్న ఆన్ లైన్ అవగాహనా తరగతుల్లో భాగంగా ఈ శనివారం (22-07-23)న , తెలుగు అకాడమీ చైర్ పర్సన్ శ్రీమతి నందమూరి లక్ష్మీ పార్వతి ప్రత్యేక ప్రసంగం ఇవ్వ నున్నారని ఆ సంస్థ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు ఒక ప్రకటనలో తెలిపారు. "మాధ్యమాలు – తెలుగు భాష" అనే అంశం పై శనివారం ఉదయం 9నుంచి 10 గంటల వరకు నందమూరి లక్ష్మీ పార్వతి ప్రసంగిస్తారని ఆ ప్రకటన లో చైర్మన్ పేర్కొన్నారు. రచనా వ్యాసంగం లో విశిష్ట అనుభవం వున్న శ్రీమతి నందమూరి లక్ష్మీ పార్వతి ప్రసంగం గొప్ప అవకాశమని,"డిప్లొమా ఇన్ జర్నలిజం" కోర్సు విద్యార్థులు, వర్కింగ్ జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అదే రోజు "సమాచార హక్కు చట్టం అవగాహన " అనే అంశం పై సమాచార హక్కు చట్టం, కమీషనర్ ఉల్చాల హరిప్రసాద్ రెడ్డి ఉదయం 8నుంచి 9 గంటల వరకు ప్రత్యేక ప్రసంగం ఇస్తారని, డిప్లొమా ఇన్ జర్నలిజం" కోర్సు విద్యార్థులు, వర్కింగ్ జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి చైర్మన్ అధ్యక్షత వహిస్తారని, కోర్సు కోఆర్డినేటర్ ఎల్.వి.కె. రెడ్డి పరిచయ కర్తగా, మీడియా అకాడమీ కంటెంట్ ఎడిటర్ కలమండ శరత్ బాబు సమన్వయ కర్తగా వ్యవహరిస్తారని చైర్మన్ ఆ ప్రకటనలో తెలిపారు.

## రూ 1.08 కోట్లు డ్వాక్రా మహిళాల సొమ్ము నెల ఆఖరికి జమ: ఎమ్మెల్యే ప్రతాప్



ఆగిరిపల్లి, జులై 21 ప్రజా పాలన, (ప్రతినిధి):మండల పరిధి తోటపల్లి ,నర్సింగ్ పాలెం సగ్గురు గ్రామాల డ్వాక్రా మహిళా , సంఘాలు నష్టపోయిన రూ .1.08కోట్లు వాయిదా సొమ్మును జులై 31 లోపు చెల్లించేందుకు బ్యాంక్ అధికారులు ఒప్పుకున్నట్లు నూజివీడు శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు తెలిపారు . శుక్రవారం ఆగిరిపల్లి యూనియన్ బ్యాంక్( ఆంధ్ర బ్యాంక్) దగ్గర డ్వాక్రా మహిళలతో ఎమ్మెల్యే ప్రతాప్ మాట్లాడుతూ బ్యాంక్ అసిస్టెంట్ రీజనల్ మేనేజరు బి హరీష్ (బ్యాంక్ అధికారి)తో చర్చించామని, బిజినెస్ కరస్పాండెంట్ ద్వారా సేకరించిన వాయిదా సొమ్ములను ,ఈ నెలాఖరు నాటికి మహిళల ఖాతాల్లో జమ చేస్తామని లిఖితపూర్వకంగా హామీ ఇచ్చారని , మండలంలో ఇంకా డ్వాక్రా ఏ గ్రూపు కైనా నష్టం వాటిలినట్లయితే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే ప్రతాప్ అన్నారు. ఈ సందర్భంగా బ్యాంక్ అధికారి హరీష్ మాట్లాడుతూ డ్వాక్రా మహిళలు నష్టపోయిన సొమ్మును పై అధికారులతో సంప్రదించి, మహిళల ఖాతాలో జమ చేస్తామని ,అదనంగా ఎటువంటి వడ్డీలు లేకుండా, అర్హత ఉన్న గ్రూపులకు ,మరల లోన్ సదుపాయం ఏర్పాటు చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో నూజివీడు డి.ఎస్.పి ఈ .అశోక్ కుమార్ గౌడ్ ,నూజివీడు రూరల్ సీఐ ఆర్. అంకబాబు, తాసిల్దార్ ఎం .ఉదయ భాస్కర్ ,ఎంపీపీ గోళ్ల అనూష ఇస్సాకు ,జడ్పిసి పిన్ని బోయిన వీరబాబు ,వైసీపీ మండల అధ్యక్షులు పల్లగాని నరసింహారావు , వైసీపీ నాయకులు మచ్చ హరిబాబు , మండల సచివాలయ కన్వీనర్ నందూరు భాస్కర్ ప్రసాద్, నరసింగపాలెం మాజీ సర్పంచ్ పొన్నం ఎర్ర బాబు , ఏపిఎం బొలగాని రామకృష్ణ ,సోషల్ మీడియా కన్వీనర్ వాకాసకేసరావు, మండల వైసిపి యూత్ అధ్యక్షులు బెజవాడ శ్రీహర్ష, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల ఎజ్రా ను సన్మానించిన ఆంధ్ర ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కాల్వ రవి



పల్నాడు జిల్లా .నరసరావుపేట .జూలై 21 (ప్రజాపాలన ప్రతినిధి. ):రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ గా కందుల ఎజ్రా నియుమితులైన సందర్భంగా స్థానిక మంగళగిరి ఎస్సీ కార్పొరేషన్ ఆఫీస్ నందు ఆంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కాల్వ రవి శుభాకాక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం కందుల ఎజ్రా ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు ఆంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కాల్వ రవి ఎస్సీ కార్పొరేషన్ ఎండి చిన్న రాములు రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ జి. అచ్యుత్ , రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్ పాలపర్తి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## దేశస్థాయిలో అందించే జ్ఞాన భాస్కర అవార్డుకు డివిజన్ అర్చక సంఘం అధ్యక్షుడు భాస్కరావు ఎంపిక



గుడివాడ : భారత దేశస్థాయిలో అందించే జ్ఞాన భాస్కర అనుబిరుదుతో సువర్ణ ఘంటా కంకణం అందించే అవార్డుకు స్థానిక శ్రీవీరాంజనేయస్వామి దేవాలయం ప్రధాన వంశపారం పర్య అర్చకులు, గుడివాడ డివిజన్ అర్చక సంఘం అధ్యక్షులు యడవల్లి విజయభాస్కరావు ఎంపికైనట్లు గుడివాడ డివిజన్ అర్చక సంఘం శుక్రవారం ఒక ప్రకటలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అగష్టు 6వ తేదిన సికింద్రాబాద్‌లోని రుద్రాక్ష వైభవ పీఠంలో భారత దేశంలోని అన్ని శాఖల బ్రహ్మణ నిష్టాతులైన 175 మందిని ఎంపిక చేసిన వారికి జ్ఞాన భాస్కర బిరుదుతో సువర్ణ ఘంటా కంకణం అవార్డుతో విజయభాస్కరరావును సత్కరిచనుట్లు తెలిపారు.

## ప్రజా సంక్షేమ పాలనకు మరో రూపమే ముఖ్యమంత్రి జగన్: వైసిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్



వేటపాలెం, జూలై 21, ప్రజాపాలన : ప్రజా సంక్షేమ పాలనకు మరో రూపమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని, వైసిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ అన్నారు. వేటపాలెం మండలం, దేశాయిపేట-1 గ్రామసచివాలయ పరిధిలో, జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో, వైసిపి ఇంచార్జ్ కరణం వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్చార్జి వెంకటేష్ మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతం త మాత్రంగా ఉన్నా కూడా, పాదయాత్రలో హామీ ఇచ్చిన మేరకు, ప్రతి ఒక్క సంక్షే మ పథకాన్ని, క్రమం తప్పక అమలు చేస్తున్న మహెూ న్నత వ్యక్తి ముఖ్యమంత్రి జగన్ అని ప్రశంసించారు. రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న జగన్‌కు, ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ధ్రువీకరణ పత్రాలను అధికారులతో కలిసి, దరఖాస్తుదారులకు ఇన్చార్జి వెంకటేష్ అందజేశారు. తొలుత స్థానిక నాయకులు ఇన్చార్జి వెంకటేష్ ఘనస్వాగతం పలికి, మర్యాదపూర్వకంగా సన్మానించారు. కార్యక్రమంలో స్పెషల్‌ఆఫీసర్ రాజా దిబోరా, ఎంపీడీఓ నేతాజీ, డి.టి.మహేశ్వరి, ఏ.ఓ.కాశీవిశ్వనాథ్, హౌసింగ్ ఏ.ఇ.సుబ్బారావు, ఏపీఎం శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ చల్లా జనార్ధన్, మాజీ సర్పంచ్ లేళ్ల శ్రీధర్, మాజీ సర్పంచ్ కట్టా గంగయ్య, బొడ్డు సుబ్బారావు, కర్ణ లక్ష్మణరావు, కర్ణ ప్రసాద్, దంతం హనుమంతరావు (మంతు), ఆదెమ్మ, బట్ట శ్రీను, పృధ్వి చంద్రమోహన్, సచివాలయ కన్వీనర్లు, జేసీఎస్ మండల కన్వీనర్లు, వార్డు వాలంటీర్లు, గృహసారధులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ వెరిఫికేషన్ లో బూత్ కన్వీనర్లు అప్రమత్తంగా ఉండాలి: టిడిపి చీరాల ఇన్చార్జి యం.యం.కొండయ్య



చీరాల, జూలై 21, ప్రజాపాలన : ఓటర్ వెరిఫికేషన్ లో బూత్ కన్వీనర్లు అప్రమత్తంగా ఉండాలని, అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం దుర్వినియోగానికి పాల్పడే అవకాశాలు మెండుగా ఉన్నాయని, టిడిపి బూత్ కన్వీనర్ లను, టిడిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి ఎం ఎం కొండయ్య హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్లోని 175 నియోజకవర్గాలందు, ఇంటిగ్రేటెడ్ శిక్షణా తరగతులు నిర్వ హించమని ఆదేశించగా, చీరాల నియోజకవర్గ పార్టీ కార్యాలయం నందు, చీరాల పట్టణ క్లస్టర్ ఇన్చార్జిలు యూనిట్ ఇన్చార్జులు, బూత్ కన్వీనర్లకు, టిడిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి యం.యం. కొండయ్య పర్యవేక్షణలో, శిక్షణ కార్యక్రమం నిర్వ హించారు. ఓటర్ల వెరిఫికేషన్, మన టిడిపి యాప్ డౌన్లోడ్, బాట్ యాప్ పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ నెల 21 తేదీ నుంచి ఎలక్షన్ బూత్ బి.యల్.ఓ ల పర్యవేక్షణలో, అన్ని బూత్ లలో ఓటర్ల వెరి ఫికేషన్, ప్రభు త్వ పరంగా జరగబోతుందని, కాబట్టి అందులో పార్టీల బూత్ కన్వీనర్లు కూడా పాల్గొని, ఓట్లు సక్రమంగా ఉన్నాయా?,లేవా?అని చూసుకొనే అవకాశం రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ కలిపించింద ని, ఇంచార్జి కొండయ్య తెలిపారు. తెలుగుదేశంపార్టీ చీరాల పట్టణ బి.యల్.ఏ.లకు శిక్షణా తరగతులు నిర్వహించారు. చీరాల పట్టణ క్లస్టర్స్, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్లకు శిక్షణ నిచ్చారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గజవల్లి.శ్రీను, బూత్ కన్వీనర్లు, వార్డుల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష నూతన చరిత్రకు శ్రీకారం: వైసిపి చీరాల ఇన్చార్జి కరణం వెంకటేష్



చీరాల, జూలై 21, ప్రజాపాలన : జగనన్న సురక్ష ప్రజల చెంతకే ప్రభుత్వపాలనను తీసుకు వచ్చి, నూతన చరిత్రకు శ్రీకారం చుట్టిందని , వైసిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ అన్నారు. చీరాల మున్సిపల్ పరిధిలోని, వైకుంఠపురం-2, విఠల్‌నగర్ గ్రామ సచివా లయాల పరిధిలో, జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాలలో, వైసిపి చీరాల ఇంచార్జ్ కరణం వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసీపీ ఇంచార్జ్ వెంకటేష్ మాట్లాడుతూ,గాంధీ కలలు కన్న స్వరాజ్యాన్ని,కళ్ళ ముందుకు వాస్తవ రూపంలో, తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఇంటివద్దే పెన్షన్స్ అందజేయడమే కాకుండా, ఏకంగా ప్రభుత్వ పరిపాలనను, ఇంటి వద్దకు తీసుకువచ్చి, ఏ రాష్ట్రం లో లేని విధంగా,అనేక సం క్షేమ పథకాలను ప్రవేశపెట్టి వి నూత్న చరిత్రకు,ముఖ్యమంత్రి జగన్ శ్రీకారం చుట్టారన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా, అధికారులు,నాయకులతో కలిసి,దరఖాస్తుదారులకు ధృవీకరణ పత్రాలను అందజేశారు. తొలుత స్థానిక నాయకులు వైసిపి ఇంచార్జ్ వెంకటేష్ కు ఘనస్వాగతం పలికి,మర్యాదపూర్వకంగా సన్మానించారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ రామచంద్రా రెడ్డి, ఈసర్ల సుజాత, అప్పాల అరుణ, షేక్ సుభాని, అప్పాల శ్రీనివాసరెడ్డి, షేక్ ఖాతూరినిసా, షేక్ రీయాజ్, ఈసర్ల బుజ్జి, అశోక్, షేక్ కబీర్, గుంటూరు ప్రభాకర్ రావు, కీర్తి వెంకట్రావు, బత్తుల అనిల్, కలవకూరి యానాదిరావు, మించాల సాంబశివరావు, మల్లెల లలితరాజశేఖర్, కోలా శివ, డొక్కా ప్రవీణ్, గోలి గంగాధర్, సచివాలయ కన్వీనర్లు, జేసీఎస్ మండల కన్వీనర్లు,వార్డు వాలంటీర్లు, గృహసారధులు, సచివాల య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాల విత్తనాలతో అధిక దిగుబడి

**వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి**



చీరాల, జూలై 21, ప్రజాపాలన : చిరుధాన్యాల విత్తనాలను ఉపయోగించి, భూమిని సారవంతం చేయడం ద్వారా, రైతులు తక్కువ పెట్టు బడితో అధిక పంట దిగుబడి సాధించవచ్చని, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణా రెడ్డి స్పష్టం చేశారు. చీరాల మండలం, బుర్లవారిపాలెం పంచాయితీ పరిధిలో, ప్రకృతి వ్యవసాయ శాఖ వారు భూసారం పెంచేందుకు, పి.ఎం.డి.ఎస్. పథకం కింద, రైతులకు 32 రకాల చిరుధాన్యాల విత్తనాల పంపిణీ కార్యక్రమంలో, చైర్మన్ రమణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చిరు ధాన్యాల విత్తనాలను, భూసార పెంచేందుకు ఎలా వినియోగించాలో, అధికారులతో కలిసి, చైర్మన్ రమణారెడ్డి రైతులకు వివరించారు. 32 రకాల చిరు ధాన్యాల విత్తనాలను కలిపి, 12 కేజీలు ఒక ఎకరానికి చల్లాలని, కొంచెం ఎత్తు పెరిగిన తర్వాత, భూమిలో కలియదున్నాలని, తద్వారా భూమి బాగా సారవంతం అవుతుందని వివరించారు. ఇది నాలుగు ట్రాక్టర్ల పశువుల ఎరువుతో సమానమని, తక్కువ ఖర్చుతో భూమి సారవంతం అవుతుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, చిరు ధాన్యాల విత్తనాలు ఎప్పుడు కావాలన్నా, ప్రకృతి వ్యవసాయ శాఖ వారు అంద జేస్తా రన్నారు. కనుక రైతులందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతాంగ సమస్యల పరిష్కారానికి, ఎమ్మెల్యే కరణం బల రామకృష్ణమూర్తి, వైసీపీ ఇన్చార్జి కరణం వెంకటేష్ లు, ప్రత్యేక శ్రద్ధ చూపటం ప్రశంసనీయమని, రైతులు ఎవరికైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, వాటిని ఎమ్మెల్యే, వైసీపీ ఇన్చార్జి ల దృష్టికి తీసుకువెళ్లి, సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమం లో చీరాల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డితో పాటు, మండలి సభ్యులు గవిని యానాదిరావు, మాజీ సర్పంచ్ గవిని నారాయణ, ప్రకృతి వ్యవసాయ ఐ.సి.ఆర్.పి.లు స్వరూప, శిరీష, కవిత, రైతులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష లో రాష్ట్రంలోనే కావూరివారిపాలెం ఫస్ట్ - తహసీల్దార్ ప్రభాకరరావు కు ప్రశంసల వెల్లువ



చీరాల, జూలై 21, ప్రజాపాలన : జగనన్న సురక్ష కార్యక్రమంలో, అత్యధిక సర్వీసులు చేసిన సచివాలయంగా,చీరాల మండలం, కావూరి వారి పాలెం సచివాలయం, రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. జగనన్న సురక్ష కార్యక్రమంలో, రాష్ట్రంలో కావూరివారి పాలెం గ్రామ సచివాలయం, 6671 సర్వీసులు చేసి,మొదటి స్థానంలో నిలవడం ఎంతో ఆనందంగా ఉందని, తహసీల్దార్ జె. ప్రభాకరరావు హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు జగనన్న సురక్ష కార్యక్రమంలో, బాపట్ల జిల్లాలో, చీరాల మండలం రూరల్ పరిధిలో 35475 సర్వీసులు, అర్బన్ పరి ధిలో 16731, మొత్తం 52206 సర్వీసులు చేసి, జిల్లాలో మొదటి స్థానంలో నిలవడంతో, తహసీల్దార్ ప్రభాకరరావుకు ప్రశంసలు వెల్లు వె త్తాయి. రెవెన్యూ,సచివాలయ అధికారులను సమన్వయపరిచి, మెరుగైన సర్వీసులు అందించేలా, వారిని చైతన్య పరిచి ప్రోత్సహించిన తహసీ ల్దార్ ను ఉన్నతాధికారులు అభినందించారు. రికార్డ్ సాధించేలా చక్కగా పనిచేస్తున్న వాలంటీర్ లను, సచివాలయం సిబ్బందిని, తహసీల్దార్ జె.ప్రభాకరరావు అభినందించారు. సహకారాన్ని అందించిన ప్రతి ఒక్కరికి, పేరు పేరునా ధన్య వాదాలు తెలియ జేశారు.

## విద్యకు చేయూత, అదృష్టంగా భావిస్తుంటాం



వేటపాలెం, జూలై 21, ప్రజాపాలన : విద్యను కొనసాగించాలనుకున్న, పేద విద్యార్థులకు తమ వంతు చేయూతని అందించే, అవకాశం రావడం తమ అదృష్టంగా భావిస్తుంటామని, తమ సంఘం విద్యను ప్రోత్సహించడానికి ప్రథమప్రాధాన్యతను ఇస్తుందని, పట్ట భద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు అన్నారు. పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో, బరోడా పార్లే యూనివర్సిటీ లో బిటెక్ 2వ సంవత్సరము చదువుతున్న, తన కుమారుని చదువుకు సహకారం కోరగా, అందుకు అనుగుణంగా రు.5,000/- లను, రాజ మహేష్ నిమిత్తం, విద్యార్థి తండ్రికి అందజేశారు. కార్యక్రమంలో పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు, సభ్యులు వుటుకూరీ కోటిస్వామిగుప్త, అమరా హరికృష్ణ, రావి మస్తాన్ రెడ్డి, పూల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర అభివృద్ధి, రాష్ట్రానికి ఉజ్జ్వల భవిష్యత్తు తెలుగు దేశం పార్టీతోనే సాధ్యం

**టిడిపి బాపట్ల పార్లమెంట్ నిర్వాహక కార్యదర్శి చింతా. రామకృష్ణారావు(రాము)**



వేటపాలెం, జూలై 21, ప్రజా పాలన : రాష్ట్ర అభివృద్ధి, ప్రజలకు ఉజ్జ్వల భవిష్యత్తు తెలుగు దేశం పార్టీతోనే సాధ్యమని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్ల మెంట్ నిర్వాహక కార్యదర్శి చింతా.రామకృష్ణా రావు(రాము) అన్నారు. తెలుగుదేశం పార్టీ, చీరాల నియోజకవర్గ ఇన్చార్జ్ యం.యం. కొండయ్య ఆదేశానుసారం, ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తు కు గ్యారెంటీ ఇస్తూ, తెలుగుదేశం పార్టీ హామీలుగా ఇస్తున్న పథకాలను, ఇంటింటికి వివరిస్తూ, దేశాయిపేట పంచాయితీ నవ జ్యోతి యానాది కాలనీ లో,టీడీపీ నాయకులు కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాసిక వీరభద్రయ్య,చింతా రామకృష్ణారావు (రాము), గుత్తి వీరప్రసాద్, నిమ్మని పిచ్చయ్య, జాగాబత్తుని పోతురాజు, బుద్ధి బసవచారి, బండారు బాలాజీ, బుద్ధి వెంకటేశ్వర్లు, పిచ్చుక వెంకట సుబ్బారావు, బొడ్డు రవికుమార్ , నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుండాల రాకేష్‌కు గుఱ్ఱం జాషువా సాహిత్య పురస్కారం



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూలై 21 (ప్రజాపాలన ప్రతినిధి.): నరసరావుపేట కు చెందిన గుండాల రాకేష్ గుఱ్ఱం జాషువా సాహిత్య పురస్కారం తో పాటు "సాహితీ విద్యారత్న" బిరుదు ప్రదానం చేస్తున్నట్లు పద్మభూషణ్ గుర్రం జాషువా స్మారక కళా పరిషత్ ప్రకటించింది. విద్యావేత్తగా అనేక కార్యక్రమములు చేయుటయే కాక, విద్యా సంస్థను స్థాపించి విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించుటయే గాక ప్రముఖ కవిగా అనేక కవితలు, వ్యాసములు, కథలు వ్రాసి రాష్ట్రస్థాయిలో అనేక సంస్థలచే సన్మానములు, పురస్కారములు పొందియున్న రాకేష్ కు ఈ నెల 24 న మహాకవి గుర్రం జాషువా 51 వర్ధంతి సందర్భంగా తెనాలిలోని కవిరాజపార్కులో గల సీనియర్ సిటిజన్ హాల్లో జరుగు కార్యక్రమములో ఈ పురస్కారాన్ని, "సాహితీ విద్యా రత్న" బిరుదును ప్రధానం చేయునున్నట్లు కళాపరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పెద్దేటి యోహాను తెలిపారు. ఈ సభకు రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు, మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ , ప్రముఖ రచయిత జి కృపాచారి గారు, బొల్లిమంత కృష్ణ తదితరులు హాజరు అవుతారని ఆయన పేర్కొన్నారు.




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
శనివారం 22, జులై 2023

# సమానత్వ విలువలో భాగమే పౌరస్మృతి

దేశానికి స్వాత్రంత్యం సిద్ధించిన అనంతరం ఉమ్మడి భారతదేశ అవసరాలకోసం రాజ్యాంగాన్ని రాయటం మొదలైంది. అదే సమయంలో ముస్లింల కోసం ప్రత్యేక దేశం కావాలని జిన్నా పట్టుబట్టారు. మహాత్మా గాంధీ సూచన మేరకు నాడు జిన్నా కోరుకున్నట్టుగానే దేశ విభజన జరిగి పాకిస్థాన్ ఏర్పడింది. జిన్నా కోరిక మేరకు పాకిస్థాన్ ఏర్పడినప్పటికీ, ఉభయ దేశాల అంగీకారం మేరకు ఇష్టమున్న ముస్లింలు భారతదేశ పౌరులుగా కొనసాగవచ్చని, అలాగే పాకిస్థాన్ ఏర్పడే నాటికి ఆ ప్రాంతంలో ఉండి అక్కడే జీవించాలని అనుకునే హిందువులు, బౌద్ధులు, సిక్కులు, క్రైస్తవులు పాకిస్థాన్ పౌరులుగా కొనసాగవచ్చని ఉభయ పక్షాలు అంగీకరించాయి. అంతవరకు బాగానే ఉన్నా, భారతదేశంలో నివసించే ముస్లిం మైనార్టీలకు రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్ వంటి ప్రత్యేక హక్కులు కావాలని పార్లమెంటులో ముస్లిం నాయకులు కోరినప్పుడు, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్ అంబేద్కర్ మాట్లాడుతూ జిన్నా కోరిక మేరకు ప్రత్యేక దేశం ఇచ్చిన తరువాత మరల మత ప్రాతిపదికన ప్రత్యేక హక్కులను భారతదేశ రాజ్యాంగం ప్రకారం ఇవ్వడానికి అవకాశం లేదని వ్యాఖ్యానించారు. రిజర్వేషన్లు కేవలం వివక్షకు గురి అవుతున్న షెడ్యూల్డ్ కులాలకు, తెగలకు, వెనుకబడిన తరగతులకు పరిమితమని అన్నారు. రాజ్యంగంలో ప్రాథమిక హక్కులను సమానత్వ స్ఫూర్తితో దేశ పౌరులందరికీ కుల, మత, జాతి, వర్ణ, లింగ వివక్ష లేకుండా ప్రసాదించడం జరిగింది.నేడు దేశంలో ఉమ్మడి పౌర స్మృతి (యుసీసీ) చుట్టూ చర్చోపచర్చలు నడుస్తున్న క్రమంలో రాజ్యాంగం రచించే సమయంలో రాజ్యాంగ సభ కమిటీలో జరిగిన చర్చల సారాంశాన్ని ప్రజలకు తెలుపవలసిన అవసరం ఉంది. నాడు యుసీసీ పైన చర్చల అనంతరం దాన్ని ఆదేశ సూత్రాలలో పొందుపరిచారు. అయితే ఈ అంశంపై భవిష్యత్తులో ప్రభుత్వాలు చట్టాలు చేసే వెసులుబాటు ఇవ్వడం కోసం మత ఆధారిత పర్సనల్ లా అమలులో పౌరులకు వచ్చే ప్రతికూలతలను బట్టి కొత్త చట్టాలు లేదా ఉన్న చట్టాలలో మార్పులు చేర్పుల ద్వారా కుల, మత, లింగ, ప్రాంత వివక్ష లేకుండా దేశ పౌరుల ప్రాథమిక హక్కుల రక్షణకు ప్రభుత్వాలు చర్యలకు ఉపక్రమించవచ్చని తెలిపారు. దీన్ని బట్టి గమనిస్తే యుసీసీని ఆదేశ సూత్రాలలో ఉంచడం తాత్కాలికం మాత్రమే అని రాజ్యాంగ రచయితలు తెలుపగా నాటి పార్లమెంట్ ఆమోదించిందని గోచరిస్తుంది. కాని గత 75 ఏళ్ళపాటు సంతుష్టీకరణ ఓట్ల రాజకీయం కోసం ఈ అంశాన్ని అణచివేశారు. రాజ్యాంగం ప్రకారం దేశంలోని పౌరులందరికీ సమాన హక్కులు కల్పించినప్పుడు చట్టాలు అందరికి సమానంగా అమలు చేయాలన్న భావన మాత్రమే నిజమైన సెక్యులర్ భావన అవుతుంది. కొంతమంది దేశ పౌరుల ప్రాథమిక హక్కులు హరించి వేసే విధంగా, సమానత్వానికి విరుద్ధంగా పర్సనల్ లా రూపంలో ప్రత్యేక చట్టాలు అమలు చేస్తే అది ఏ విధంగా సెక్యులర్ భావజాలం అవుతుంది? దానికి మద్దతు ఇచ్చేవారు లౌకికవాదులు ఎలా అవుతారు? లోతుగా అధ్యయనం చేస్తే, తప్పు చేసినవారు, బాధితులు వారి వారి సానుకూలతలను బట్టి 'పబ్లిక్ లా'ను వినియోగించుకుంటూ, వారి వ్యక్తిగత లబ్ధికి మాత్రం 'మా మతం, ఆచారం, సాంప్రదాయం' అంటూ 'పర్సనల్ లా'ను వినియోగించుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితులపై లౌకికవాదం, సెక్యులర్ భావాలు అంటూ మాట్లాడేవారంతా మౌనం దాల్చడం మన దౌర్భాగ్యం. కాలానుగుణంగా మార్పులు చేర్పులకు ఒప్పుకోకుండా గతంలోనూ 'మా ఆచారం, మా సంప్రదాయం' అని మొండిపట్టు పట్టి ఉంటే నాటి దురాచారమైన సతీసహగమనం రద్దు అయ్యేదా? బాల్య వివాహాలు ఆగేవా? అంటరానితనానికి వ్యతిరేకంగా చట్టాలు వచ్చేవా? పౌరుల హక్కుల్లో సమానత్వం కోసం సంస్కరణలు అవసరం. వాటిని ఆపే ప్రయత్నం చేస్తూ సెక్యులర్ భావాలు వల్లెవేసేవారు సూడో సెక్యులర్‌వాదులే అవుతారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దశాబ్దాలుగా మన దేశంలో మమేకమైన అన్ని వర్గాల పౌరులను సమానంగా ఆదరిస్తూ వస్తున్నది. ప్రజలందరూ శాంతి సామరస్యాలతో కలిసి జీవించడం కోసం అనేక సామాజిక సంస్కరణలను తీసుకువచ్చింది. ఈ ప్రక్రియలో భాగంగా నేడు ఉమ్మడి పౌరస్మృతి తేవడం ద్వారా దేశంలోని ఇతర మహిళల మాదిరిగానే మైనార్టీ మహిళల హక్కులను పరిరక్షించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ చట్టం ఒక మతానికో, ప్రాంతానికో, కొంతమందికో సంబంధించిన అంశం కాదని గుర్తుపెట్టుకోవాలి. గతంలో ట్రిపుల్ తలాక్ చట్టాన్ని రూపొందించినప్పుడు మైనార్టీల ఆచార సంప్రదాయాలలో ప్రభుత్వ జోక్యం అంటూ కొందరు రెచ్చగొట్టారు. కేంద్ర ప్రభుత్వ సదుద్దేశాలను వ్యతిరేకించారు. ఆర్టికల్ 370 రద్దు చేయబడినప్పుడు కూడా కొన్ని రాజకీయ ప్రేరేపిత వర్గాలు కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించాయి. కానీ నేడు కశ్మీర్‌లో ప్రజలు ఆర్థిక స్వావలంబనతో శాంతియుతంగా జీవిస్తున్నారు. సీఏఏ చట్టం ద్వారా దేశంలో మైనార్టీల పౌరసత్వం రద్దు అవుతుందంటూ కొంతమందిని తప్పుదోవ పట్టించేలా రెచ్చగొట్టారు. ఇప్పుడు దేశంలో ఎవరైనా ఈ చట్టం ద్వారా పౌరసత్వాన్ని పోగొట్టుకున్నారా అంటే సమాధానం లేదు. ఉమ్మడి పౌర స్మృతికి వ్యతిరేకంగా కొందరిని రెచ్చగొట్టే ప్రయత్నం చేయడమంటే దేశంలో సమానత్వాన్ని శాశ్వతంగా సమాధి చేయడమే. అలాగే కేంద్ర ప్రభుత్వం ఎన్నికల కోసం హడావిడిగా ఉమ్మడి పౌరస్మృతిని ముందుకు తీసుకువచ్చింది అన్నది పచ్చి అబద్ధం. ఉమ్మడి పౌర స్మృతి అమలుపై బీజేపీ తన మేనిఫెస్టోలో స్పష్టంగా హామీ ఇచ్చింది. చట్టాల అమలులో సమానత్వం లేకపోవడం రాజ్యాంగ స్ఫూర్తికి తూట్లు పొడవడం కాదా? మరి షరియా ఆచరించక తప్పదు అంటే దాన్ని అన్ని రకాల తీర్పులకూ వర్తిస్తే సమ్మతం అవుతుందా అంటే ఆ ప్రశ్నకూ సమాధానం లేదు. ఇస్లాం దేశాలైన టర్కీ, ఈజిప్టు వంటి దేశాలు షరియాని ఆచరించకుండా ఆ దేశాల అవసరాలకు అనుగుణంగా చట్టాలను ఎందుకు చేసుకున్నారో ఒక్కసారి అర్థం చేసుకుంటే మంచిది. లేకుంటే, దీర్ఘకాలంగా ముస్లింలను కేవలం ఓటు బ్యాంకు యంత్రాలుగా భావించి రాజకీయ ఎరలు వేస్తున్న వారికి మైనార్టీలే బుద్ధి చెప్పే రోజు వస్తుంది.

### ప్రతిపక్షాలు ప్రతిపాదించిన..

# ఇండియా సాధ్యపడేనా ?

## రెండు తెలుగు రాష్ట్రాల్లో చంద్ర గ్రహణం

బెంగళూరులో సమావేశమైన ప్రతిపక్ష పార్టీల కూటమిని ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇన్‌క్లూజివ్ అలయన్స్ (ఇండియా)గా పిలుస్తామని, ఎన్నికల ప్రచార నిర్వహణ కోసం ఢిల్లీలో సెక్రటేరియట్‌ను ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రకటించారు. ప్రతిపక్ష పార్టీల తదుపరి సమావేశం ముంబైలో జరుగుతుందని ఖర్గే ధృవీకరించారు. కాంగ్రెస్ చీఫ్ పదకొండు మంది సభ్యుల సమన్వయ కమిటీ కూడా ప్రకటించారు సభ్యుల పేర్లు ముంబై సమావేశంలో చర్చించనున్నారు. ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇన్‌క్లూజివ్ అలయెన్స్ం యునైటెడ్ విపక్ష ఫ్రంట్‌గా పిలవబడుతుంది, బెంగళూరులో జరిగిన కీలక సమావేశంలో పాల్గొన్న 26 పార్టీలు ఈ నిర్ణయం తీసుకున్నాయి, 2024 సాధారణ ఎన్నికల్లో "మోడీ వర్సెస్ ఇండియా" ఉంటుందని రాహుల్ గాంధీ అభివర్ణించారు. ఆ పేరు



దేశం పేరు వలెనే ఉన్నందున, చట్టపరమైన పరిశీలనను తట్టుకునే అవకాశాలు అన్వేషించాలి. ఇది ప్రజలను, ఓటర్లను తప్పుదోవ పట్టిస్తుందని ఎన్డీఏ పార్టీలు వాదిస్తున్నాయి. ఎలక్షన్ కమిషన్ కోర్టులో సవాలు చేసే అవకాశాలు ఉండవచ్చు. బీజేపీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్‌డీఏ)కి చెందిన 38 మంది సభ్యుల సమావేశం ఢిల్లీలో చాల పేలవంగా జరిగింది. సమావేశానికి హాజరైన పార్టీల్లో పదిహేను పార్టీలకు ఎక్కడ ప్రాతినిధ్యం లేని పార్టీలు ఉన్నాయి. ప్రజలలో ఏమాత్రం గుర్తింపు డిమాండ్ లేని పార్టీలను పిలిచి పెద్ద పీట వేశారు. చాలా పార్టీల పేర్లు కూడా ప్రజలు ఎప్పుడూ విని వుండరు. పదహారు పార్టీలు ఈశాన్య ప్రాంత పార్టీలు ఉన్నాయి భారతదేశంలో ఇన్ని పార్టీల గురించి ఎవరూ విని వుండరు. ఇంతకు ముందు వారు ఎలాంటి సమావేశాలు నిర్వహించలేదు కానీ ఇప్పుడు ఒక్కొక్కరుగా (ఎన్డీయే పార్టీలతో) కలుస్తున్నారు ప్రధాని మోడీ ప్రతిపక్ష పార్టీలకు భయపడుతున్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో ఎన్‌డీఏ ఐక్యంగా పోటీ చేస్తుందని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ విభాగాలు తీర్మానించాయి. ఈ సమావేశానికి తెలుగుదేశం బిఆర్ఎస్ పార్టీలు దూరంగా ఉన్నాయి వాటిని అధికార ప్రతిపక్ష పార్టీలు పక్కన పెట్టాయి. కేసియార్ , చంద్ర బాబులు ఎన్డీయే మీటింగుకు ఎందుకు వెళ్ళ లేదు అన్న చర్చ ఆసక్తికరంగా మారింది? బీజేపీ పెట్టిన అన్ని బిల్లులకు ఈ పార్టీలు మద్దతు తెలిపారు. వ్యవసాయ బోర్లకు మీటర్లు బిగిస్తే మాట్లాడరు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుంటే మాట్లాడరు. బిజేపీ కూటమిలోకి వెళ్ళితే ముస్లిం మైనార్టీ ఓట్లు పడవు అని భయం. ఇప్పుడే ఆ కూటమి లోకి వెళితే వామపక్షాలు వెంటనే యూ టర్న్ తీసుకోవచ్చు అని భయం.బీటీమ్ పాత్ర చాలా అవసరం అని తమ రిజర్వ్ ఫోర్స్ గా బీఆర్ఎస్ ఉండాలని బీజేపీ కోరిక. ఎన్నికల ముందు చేరాలా, ఎన్నికల తర్వాత చేరాలా, అసలు చేరకుండా బీజేపీబీటీమ్ గా వుండాలా, అనే విషయంలో తగినంత స్పష్టత చంద్రబాబు గారికి రాలేదు.అపర చాణిక్య మేధావి నారా చంద్రబాబు నాయుడుని పక్కన పెట్టినా మేము వచ్చే ఎన్నికల్లో జగన్ వ్యతిరేక ఓటు చీలనివ్వం మేము బీజేపీ తో అంటకాగి తిరుగుతామని తెలియజేస్తున్నాడు. 2019లో గెలిచిన దానికంటే 2024 లో పెద్ద ఆదేశాన్ని సాధించేందుకు మోడీ నాయకత్వంపై ఎన్డీయే కూటమి పార్టీలన్నీ పూర్తి విశ్వాసం ఉంచాయి. దేశమంతా అన్యాయం అక్రమం రాజ్యమేలుతుంది. ప్రజల అమాయకత్వం, నిర్లక్ష్యం ఫ్యూడల్ పాలనను నెత్తి మీదకు తెచ్చిపెట్టాయి. దేశానికి చీకటి రోజులు దాపురించాయి. దేశ పరిస్థితి చూస్తే భయమేస్తుంది అని నోబుల్ పురస్కార గ్రహీత అమర్త్యసేన్ లాంటి వారు హెచ్చరించినా మతోన్మాదులు బరితెగించారు. దేశానికి ప్రశ్నించే గొంతులు అవసరమని తెలియజేస్తున్నారు. సుభిక్షమైన సంపన్న సమూహంగా కదులుతున్న భారతదేశాన్ని దుర్భరమైన స్థితిలో చూస్తున్నాము . ప్రజల అమాయకత్వం, మిడి మిడి జ్ఞానం, మూఢ నమ్మకాలు, దేశభక్తి , నిరక్షరాస్యత దానిని అంధభక్తిగా మార్చుకున్న మతరాజకీయ ఉద్దండులు మరియు హిందూ ధర్మ సంరక్షకులు దేశాన్ని రాతి యుగం లోకిమానవ విలువలు లోపించిన దుస్థితికి నెట్టివేశారు. ప్రతి ఎన్నికలకు ముందు సెన్సేషన్ సృష్టించడం, ప్రజల మధ్య ఉద్వేగాలు రెచ్చగొట్టేలా చేసి విజయాలు సాధించడంబీ అనే ప్రక్రియలో భాగంగా ఉమ్మడి పౌరస్మృతి దుమ్ము దులిపి తెరమీదకు సంఘ పరివార్ – బిజెపి పాలకులు తెచ్చారు. ఇటీవల కర్ణాటక ఎన్నికల్లో తమ ఓటమిని జీర్ణించుకోలేక యుసిసి ద్వారా దానిని అధిగమించాలి ప్రయత్నిస్తున్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో దీనిని ఆయుధంగా వాడుకోవాలని చూస్తున్నారు. అనేక మతాలు , కులాలు , జాతులు, తెగలు వున్న మన దేశంలో ఆయా సమూహాలకు ప్రత్యేక సంస్కృతి , సంప్రదాయాలు వున్న విషయం సంఘపరివార్– బిజెపి పాలకులకు తెలియదా. రాష్ట్ర పతులలో దళితుడయిన రామనాధ్ కోవింద్ పట్ల , ఆదివాసీ అయిన ద్రౌపది ముర్మ పట్ల దేవాలయాలలో వివక్షతను ఏమనాలి? సామాజిక జీవితంలో అనేక పద్దతులలో జరుగుతున్న అస్పృశ్యత , ఇతర వివక్షతలను తొలగించే పనులు ఎందుకు చేయలేదు? శబరిమలలో మహిళల దేవాలయ ప్రవేశాన్ని వ్యతిరేకిస్తూ కుహనా ఆందోళనలు చేసిన సంఘపరివార్– బిజెపి పాలకులకు నిజంగా మహిళల సమానత్వం మీద ప్రేమ ఉన్నదా?హిందూ మతంలో కొన్ని రాష్ట్రాలలో మేనరికపు వివాహాలు ఆమోదం కాగా ,కొన్ని రాష్ట్రాలలో , కొన్ని ప్రాంతాలలో ఆమోదం లేదు. ఇతర మతాలలో అది నిషిద్ధం. కొన్ని ప్రాంతాలలో పురుషుడు చనిపోతే ఆ మహిళను అన్న లేదా తమ్ముడు వివాహం చేసుకోవడానికి ఆమోదం వుంది. గిరిజనులలో బహుభార్యాత్వం ఆమోదం వుంది. ఈశాన్య రాష్ట్రాలలో ఇల్లరికం ఆమోదం వుంది. మోసగించ బడి బిడ్డలతో ఒంటరిగా బతికే స్త్రీల హక్కుల రక్షణ సమస్యలు ఉన్నాయి. దేవదాసీ, వేశ్యలు వంటి విధి వంచితులను చట్టాలు చేసినా రక్షణ లేని వారి హక్కులు ఎలాగ ? ఎల్జీబీటీ తదితర సమూహాల హక్కులు ఎలాగ? కులాంతర వివాహాలు చేసుకున్న దంపతులపై జరుగుతున్న హత్యాకాండలు ఖండించని వారు మానవ సమానత్వాన్ని , మహిళల సమానత్వాన్ని కోరుతారా! రాజ్యాంగంలో 25, 26 ఆర్టికల్స్ లో మత స్వేచ్ఛ ఇవ్వగా మత మార్పిడి నిరోధక చట్టాలు రాష్ట్రాలలో అమలు చేస్తున్న వారు. యుసిసి కోరడం కుటిలత్వం కాదా. ఒక పక్క మత స్వేచ్ఛ రాజ్యాంగం ఇవ్వగా బీ మత స్వేచ్ఛను హరించేలా వ్యవహరించడం రాజ్యాంగ విరుద్ధం కాదా?. యుసిసి చేయడం ప్రధానంగా మహిళల కోసం అని చెబుతున్న పాలకులు మహిళల ప్రత్యేక హక్కుల రక్షణ కోసం ఈ తొమ్మిది సంవత్సరాలలో ఏ చట్టాలు చేయక పోగా ఉన్న హక్కులను కూడా హరించే ప్రయత్నాలు చేస్తున్నారు. మహిళల ఉద్యోగాల మీద వారి చదువు మీద ఆంక్షలు విధించే వారు యుసిసి కోరడంలో ఉద్దేశ్యం ఏమిటి? ప్రధానంగా %ఖజజ% పేరుతో మైనారిటీలు మహిళా వ్యతిరేకులు అని చెప్పి, ప్రజలలో విభజన సాధించి, దానిని ఎన్నికల విజయానికి వాడుకునే దురుద్దేశం కాదా. ఈ విషయంలో చిత్త శుద్ధి పాలకులకు వుంటే ఈ నాలుగు సంవత్సరాలలో ప్రజలలో చర్చలు ఎందుకు నిర్వహించ లేదు, అభిప్రాయ సేకరణ ఎందుకు చేయలేదు? అలాగే గో సంరక్షణ పేరుతో ప్రత్యేకించి మైనారిటీలను వేధించడం మనకు తెలిసిన విషయమే కదా. ఒకే దేశం, ఒకే భాష, ఒకే చట్టం అన్న వారు ఒకే మతం కోసం చేసే ప్రయత్నాలా. ముందుగా ఆయా సమూహాలలో, మతాలలో, కులాలలో , జాతులు , తెగలలో సంస్కరణలు అమలు చేయాలి. వాటి ద్వారా ఆయా సమూహాలలో సమానత్వాన్ని సాధించాలి. యుసిసి పేరుతో సంఘ పరివార్, బిజెపి పాలకులు చేస్తున్నది విద్వేష, విభజనవాద రాజకీయాలను మాత్రమే, విద్వేష , విభజన వాద రాజకీయాలను ఓడించాలి. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడేందుకు కృషి చేసే పార్టీలను గెలిపించాలి.

**డా. ముచ్చుకోట. సురేష్ బాబు,**
**అధ్యక్షులు, ప్రజాసైన్స్ వేదిక**

# రెండు సమావేశాలు

అధికార, ప్రతిపక్ష పార్టీలు మంగళవారం నాడు విడివిడిగా జరిపిన సమావేశాలకు ఎంతో ప్రాధాన్యత ఉంది. బిజెపి దుష్ట పాలనను అంతమొందించాలన్న లక్ష్యంతో ప్రతిపక్ష పార్టీలు బెంగళూరులో సమావేశం కాగా, ఎలాగైనా మళ్లీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా తొమ్మిదేళ్లుగా మరచిపోయిన ఎన్‌డిఎ పార్టీలతో పాలక బిజెపి హడావిడిగా దేశ రాజధాని నగరం ఢిల్లీలో సమావేశం నిర్వహించింది. కేవలం ఎన్నికల దృష్టితోనే కాకుండా దేశ భవిష్యత్తుకు కూడా ఈ రెండు సమావేశాలు ఎంతో కీలకమైనవి! ప్రతిపక్షాలు చేస్తున్న ప్రయత్నాలు దేశ ప్రజలకు కొత్తేమీకాదు. బెంగళూరు తరహా సమావేశం ఇంతకుముందు పాట్నాలో జరిగింది. దాని కొనసాగింపుగానే తాజా సమావేశం జరిగింది. రానున్న రోజుల్లోనూ మరికొన్ని సమావేశాలు ఉంటాయని, వాటిలోనే తమ కార్యాచరణను వెల్లడిస్తామని ప్రతిపక్ష నేతలు ప్రకటించారు. అయితే, గత బడ్జెట్ సమావేశాల్లో ప్రతిపక్షాలన్నింటిని కట్టగట్టి ఓడించడానికి తానొక్కడినే చాలంటూ ఛాతీ విరుచుకున్న ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆకస్మికంగా ఎన్‌డిఎ పల్లవిని ఎత్తుకోవడమే అనూహ్యం! నిజానికి గుజరాత్‌లో మినహా గత మూడేళ్లలో వివిధ రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు మరీ ముఖ్యంగా హిమాచల్, కర్ణాటక ఫలితాలు బిజెపికి వణుకు పుట్టించాయి. ఆ తరువాత 26 ప్రతిపక్ష పార్టీలు ఏకం కావడం బిజెపి నేతలను బెంబేలెత్తిస్తున్నాయనడానికి ఈ హఠాత్తు సమావేశమే ఒక నిదర్శనం. హిందుత్వ నినాదంతో దేశ ప్రజలను చీల్చాలన్న ఎత్తుగడ ఎల్లకాలం సాగదని స్పష్టమౌతోంది. ప్రతిపక్షాల సమావేశానికి 26 పార్టీలు హాజరుకాగా, తాము నిర్వహించిన సమావేశానికి 38 పార్టీలు హాజరయ్యాయని బిజెపి గొప్పగా చెప్పుకుంటోంది. నిజానికి ఈ 38 పార్టీలలో రెండింటికి మాత్రమే పార్లమెంటులో చెప్పుకోదగ్గ స్థాయిలో ప్రాతినిధ్యం ఉంది. 24 పార్టీలకు ప్రాతినిధ్యం లేదు. మిగిలిన వాటికి ఎన్నికల సంఘం గుర్తింపే లేదు. ఆ పార్టీల్లో కూడా చాలావరకు ఇడి, సిబిఐ, ఐటి, ఎన్ఐఎ దాడులకు భయపడి వచ్చి చేరినవే! ప్రతిపక్షాల సమావేశంలో ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సమానత్వం, సామాజిక న్యాయం, అభివృద్ధి వంటి అంశాలు చర్చకు వచ్చాయి. తొమ్మిదేళ్ల బిజెపి పాలనలో ప్రజల హక్కులపైనా, జీవనోపాధిపైనా, స్వేచ్ఛపైనా, సౌభ్రాతృత్వంపైనా జరిగిన భయానక దాడిని విపక్ష నేతలు చర్చించారు. వీటిని పునరుద్ధరించడమే లక్ష్యంగా ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇంక్లూజివ్ అలయెన్స్ (ఐఎన్‌డిఐఎ–ఇండియా)ను ప్రకటించారు. ఈ దిశలో మరింత విస్తృత కార్యాచరణను రూపొందించడమే లక్ష్యంగా త్వరలో మరోసారి సమావేశం కానున్నట్లు తెలిపారు. భేటీ అనంతరం నాయకులు చేసిన ప్రకటనలు కూడా ఈ స్ఫూర్తినే కనపరిచాయి. ప్రధాని పదవి పట్ల కాంగ్రెస్‌కు ఎటువంటి ఆసక్తి లేదని ఆ పార్టీ అధ్యక్షుడు ఖర్గే ప్రకటించడం, మిగిలిన పార్టీల నాయకులు కూడా ఇదే వైఖరి అవలంభించడం ఆహ్వానించదగిన పరిణామం. ప్రతిపక్షాల మధ్య వ్యక్తమైన ఇటువంటి ఐక్యతే గతంలో ఒకసారి బిజెపి ప్రభుత్వాన్ని అధికారం నుండి దించగలిగింది. ఎన్నికల సమరంలో రాష్ట్రాల పరిధిలో ఎక్కడికక్కడ సహకరించుకోవడం ద్వారా బిజెపి వ్యతిరేక ఓటు చీలకుండా చూడాలన్న ఏకాభిప్రాయానికి విపక్ష పార్టీలు వచ్చాయి. బిజెపి నిర్వహించిన ఎన్‌డిఎ సమావేశం దీనికి భిన్నంగా నరేంద్రమోడీ చుట్టూ తిరిగింది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల ఊసే ఈ సమావేశంలో కనిపించలేదు. మోడీ ఉపన్యాసం ప్రతిపక్షాలను ఆడిపోసుకోవడానికే పరిమితమైంది. తొమ్మిదేళ్ళ కాలంలో ఎన్‌డిఎ లోని వివిధ పార్టీలను నిట్టనిలువునా ఎందుకు చీల్చారో, ఇన్నేళ్ల పాటు ఒక్కసారి కూడా సమావేశం ఎందుకు నిర్వహించలేదో అన్న అంశాలపై కూడా ఆయన మిత్రపక్షాలకు వివరణ ఇవ్వలేదు. అయినా, ఆ సమావేశానికి చిన్నా చితక పార్టీలు హాజరయ్యాయంటే, ఒకటో, రెండో సీట్లు గెలవొచ్చనే ఆశ! రానున్న రోజుల్లో ఆ నమ్మకం కూడా పోదన్న గ్యారంటీ లేదు. బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ సమావేశానికి రాష్ట్రం నుండి జనసేన వెళ్లడం ఆ పార్టీతో పాటు, రాష్ట్రానికీ హాని కలిగించే చర్యే. ఈ పరిణామం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

## సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి :ఎస్సై శివ నాగబాబు

గోకవరం జులై 21 ప్రజాపాలన: గోకవరం గ్రామ శివాలయం వీధికి చెందినకొవ్వూరి హేమంత రామారెడ్డి (25) బిఎస్సి ఎలక్ట్రానిక్స్ అండ్ కంప్యూటర్ సైన్స్ చదువుకున్నారు ఉద్యోగ అవకాశం కోసం ఎదురు చూస్తూ ఇంటి వద్ద ఉంటున్నారు. అతని వాట్సాప్ నెంబర్ కు ఉద్యోగ అవకాశం కల్పిస్తామంటూ లింకు రావడంతో లింక్ ని క్లిక్ చేయడంతో అతడి పూర్తి వివరాలు అడగగా అందులో ఇచ్చిన టాస్క్ పూర్తి చేస్తే దానికి సరిపడా నగదు వస్తుందని బదులు సమాధానం రావడం ముందుగా మీరు నగదు చెల్లించవలసి వస్తుందని సందేశం రావడంతో బదులుగా లింకును అనుసరించి తన బ్యాంక్ ఖాతా నుండి దఫాలు దఫాలుగా సుమారు 6 లక్షల 18 వేల రూపాయలను అతనికి వచ్చిన ఆ లింకుకు పంపించడంతో అతనికి తిరిగి నగదు రావడం గానీ బదులుగాఎటువంటి సమాధానం రాకపోవడంతో అతను మోసపోయానని గ్రహించి తదుపరి అతడు గోకవరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు ఎస్ ఐ .ఎంవీఆర్ రెడ్డి బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.. సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి గోకవరం ఎస్సై.యు వి శివ నాగబాబు యువకులకు సూచనసైబర్ నేరాలపై గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలందరికీ పోలీసులు అవగాహన కల్పిస్తున్నప్పటికీ దానిని ఎవరూ గమనించక ముఖ్యంగా యువతఈ సైబర్ నేరస్తుల వలయంలో చిక్కి మోసపోతున్నారని ప్రతి ఒక్కరు ఇటువంటి విషయాల్లో అప్రమత్తంగాఉండి పోలీసుల సూచనలు పాటించి సైబర్ నేరస్తుల ఆగడాలను అరికట్టి దిశగా ప్రతి ఒకరు కృషి చేయాలని మీకు ఎటువంటి సందేహపురక సమాచారం అందిన పోలీసులకుసమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.....

## 23 వ తేదీన జరిగే ఛలో విజయవాడ ప్రోగ్రామ్ ను జయప్రదం చేయండి



తిరుపతి: శుక్రవారం తిరుపతి లో శ్రీ వేంకటేశ్వరవిశ్వవిద్యాలయం, సిమ్స్, మున్సిపల్ ఆఫీస్, టీటీడీ ప్రతి ఒక్క ఆఫీస్ నందు ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్, టీచర్స్ మరియు ఆఫీసర్స్ జేఏసీ పిలుపుమేరకు, పర్యవసానంగా సీనియారిటీని కొనసాగిస్తూ, యం.యల్.ఓ ల కమిటీ వారి రిపోర్టులను రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ 23-07-2023 వ తేదీన ఛలో విజయవాడ కార్యక్రమానికి సంబంధించి గోడ పత్రికను తిరుపతి జిల్లా మొత్తం ఉన్న ఉద్యోగ, ఉద్యోగినిలు మరియు ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం నాయకులు వివిధ సంఘ సభ్యులు ఆవిష్కరించడం జరిగినది.

## గిరిజన సంక్షేమ మరియు మైనార్టీ పాఠశాలలను సందర్శించిన గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



పల్నాడు జిల్లా నరసరావుపేట. జూలై 21.( ప్రజా పాలన ప్రతినిధి ):నరసరావుపేట మండలం పెద్ద తురకపాలెం గ్రామంలో నిర్మాణంలో ఉన్న గిరిజన సంక్షేమ మరియు మైనార్టీ పాఠశాలలను నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు గిరిజన సంక్షేమ అధికారులు, మైనార్టీ అధికారులు విద్యాశాఖ అధికారులు మరియు తహసీల్దార్ కలిసి సందర్శించారు అనంతరం ఎల్ కే జి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థినీ విద్యార్థులు కొరకు నిర్మాణంలో ఉన్న తరగతి గదులను బాలురు మరియు బాలికల వసతి గృహములను పరిశీలించారు అనంతరం సంబంధించిన అధికారులను నిర్మాణంలో ఉన్న భవన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కాలనీలో నిర్మాణంలో ఉన్న నూతన చర్చిని స్వయంగా వెళ్లి సందర్శించి నూతన నిర్మాణంలో ఉన్న భవనం వివరాలను గ్రామ ప్రజలు గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు గిరిజన సంక్షేమ మరియు మైనార్టీ అధికారులు, తహసిల్దార్ గారు, విద్యుత్ శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు వివిధ పాఠశాలల హెచ్ఎంలు, ప్రిన్సిపాల్ లు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ కార్పొరేషన్ చైర్మన్ లు, డైరెక్టర్లు ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీటీసీ, జడ్పిటిసి, సర్పంచులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## టిడిపి బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి: మాజీ ఎమ్మెల్యే రావి



గుడివాడ : నేడు మన రాష్ట్రంలో రాక్షస పాలన కోనసాగుతుందని ప్రజలకు అండగా టిడిపి ఉందని ప్రతి కార్యకర్త ప్రజలకు తెలపాలని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం గుడివాడ నియోజవర్గంలోని గుడ్లవల్లేలోని మండల అధ్యక్షుడు కోసరాజు బాపయ్యచౌదరి, ఐటీడీపీ మచిలీపట్నం పార్లమెంట్ అధ్యక్షుడు ఉప్పలపాటి ప్రవీణ్‌లతో కలసి ఆర్‌టిఎస్ ట్రైనింగ్ కార్యాక్రమాని నిర్వహించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు క్లస్టర్, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్లు గ్రామ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు తెలుగుదేశం పార్టీ అభిమానులు టిడిపి బలో పేతానికి కృషి చేయాలన్నారు.

## పవిత్రమైన నైపుణ్యం గల చేనేత కార్మికులను గుర్తించి గౌరవించేది జగన్ ప్రభుత్వమే: రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్



గూడూరు : జులై 21, ప్రజాపాలన :శ్రీశైల మల్లిఖార్జునస్వామికి సమర్పించేందుకు తలపాగా వస్త్రాన్ని పెడనలో రూపొందిస్తారని, అంతటి పవిత్రమైన నైపుణ్యం గల చేనేత కార్మికులను గుర్తించి గౌరవించేది జగన్ ప్రభుత్వమేననీ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం కృష్ణాజిల్లా పెడన నియోజవర్గంలో మచిలీపట్నం విజయవాడ జాతీయ రహదారిలో గూడూరు మండలంలో సుమ కన్వెన్షన్ హాలులో వైయస్సార్ నేతన్న నేస్తం జిల్లా కార్యక్రమం వేలాదిమంది చేనేత కార్మికుల సమక్షంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ2019 ఎన్నికల మ్యానిఫెస్టోలో నేతన్నలకు ఏడాదికి మగ్గం ఉన్న ప్రతి ఒక్కరికి 24 వేల రూపాయలు అందజేస్తానని హామీ ప్రజలకు ఇచ్చారని ఆ వాగ్దానాన్ని ప్రతి ఏట నెరవేర్చుకుంటూ, ఐదు సంవత్సరాలు పూర్తికాకముందే ఐదవ విడత వై.ఎస్.ఆర్ నేతన్న నేస్తం పథకం అమలకు బటన్ నొక్కుతున్నారంటే ముఖ్యమంత్రికి ఎంతో మంచి మనసు కలిగి ఉంటే తప్ప ఆ విధంగా అందరూ ఆలోచించలేరని మంత్రి జోగు రమేష్ అన్నారు. గత ఏడాది ఆగస్టు 25వ తేదీన వైయస్సార్ నేతన్న నేస్తం డబ్బులు లబ్ధిదారుల ఖాతాలో జమ కాబడ్డాయని, సంవత్సరకాలం తిరగక ముందే 11 నెలల వ్యవధిలో 24 వేల రూపాయలు నేతన్నల ఎకౌంట్లో క్రెడిట్ కాబడి, ఇప్పటివరకు ఒక్కొక్క కుటుంబానికి లక్ష ఇరవై వేల రూపాయల ఆర్థిక సహాయం జరిగిందని మంత్రి జోగి రమేష్ అన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేడు వైయస్సార్ నేతన్న నేస్తం ఐదవ విడత నిధులు రాష్ట్రవ్యాప్తంగా 80,686 మంది నేతన్నలకు 969.77 కోట్ల రూపాయలను విడుదల చేయడం ఎంతో హర్షించదగ్గ పరిణామం అని మంత్రి జోగి రమేష్ అన్నారు. నేతన్న కుటుంబాల్లో విద్యావంతులు మరింతగా పెరగాలని, పిల్లల చదువుల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలన్నారు.అనంతరం కృష్ణా జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ, గడిచిన నాలుగు సంవత్సరాలలో విద్యా, వైద్యం, ఉపాధి రంగాల్లో ఎంతో విప్లవాత్మకమైన మార్పు జరిగిందని చెప్పారు. వై.ఎస్.ఆర్. నేతన్న నేస్తం పథకము క్రింద స్వంత మగ్గము కలిగి చేనేత వృత్తి పై ఆధారపడి జీవిస్తున్న చేనేత కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి ఏడాదికి రూ. 24,000/- లు చొప్పున ఆర్థిక సహాయము అందించ పడుతున్నట్లు తెలిపారు. పై అర్హతలు కలిగి యుండి దారిద్ర్య రేఖకు ( బి పిఎల్ ) దిగువన ఉన్న ప్రతీ చేనేత కుటుంబం ఈ పథకమునకు అర్హులని అన్నారు. మగ్గం ఆధునీకరణ, నూలు కొనుగోలుకు తోడ్పాటును అందించేందుకు ఈ పథకము ఉద్దేశించబడినదన్నారు. ఆయా మొత్తాన్ని వారి బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ కాబడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ ఎం వి ఎస్ నాగిరెడ్డి, మచిలీపట్నం నగరపాలక సంస్థ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్లు మాడపాటి విజయలక్ష్మి, శీలం భారతి నాగ కుసుమ రాణి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తాతినేని పద్మ, గూడూరు ఎంపీపీ సంగా మధుసూదన్ రావు, జడ్పిటిసి వేముల సురేష్ రంగబాబు, పెడన ఏఎంసి చైర్ పర్సన్ చారుమతి రామానాయుడు, కృత్తివెన్ను జడ్పిటిసి మైలా రత్నకుమారి, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ తలుపుల వెంకటకృష్ణ, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కారుమంచి కామేశ్వరరావు, గూడూరు మండలం వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు వర్ణం మహాలక్ష్మయ్య నాయుడు, కృష్ణాజిల్లా చేనేత, జౌళి శాఖ అధికారి కే. అప్పారావు ,తహసిల్దర్ విజయ ప్రసాద్, ఎంపీడీవో సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ సంఘ విద్రోహి..: గోపిరెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూలై 21 (ప్రజా పాలన ప్రతినిధి): పేదల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం అని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. 5వ వార్డ్ అనగా క్రిస్టియన్ పాలెం పరిధిలోగల సచివాలయంలో 7.68 కోట్లలతో సంక్షేమ పథకాలు ద్వారా లబ్దిదారులకు అందజేశాం, 61.50 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్ట్ లు, గడప గడప ద్వారా అభివృద్ధి, ఇళ్ల పట్టాల కింద 266 మందికి మంజూరు చేసాము. జగనన్న సురక్ష ప్రత్యేక క్యాంపు ద్వారా 1417 వివిధ రకాల అర్జీలు దరఖాస్తు చేసుకోగా ఈ రోజు 1275 మందికి రేషన్ కార్డ్, ఆదాయ, కుల, జనన మరణ, తదితర 11 రకాల సర్టిఫికెట్లను మంజూరు చేసాం. డ్వాక్రా అక్క చెల్లెమ్మ బ్యాంకు లింకేజ్ ద్వారా 61 గ్రూపులుగాను 9.82 కోట్ల రూపాయలు మంజూరు. ఈ సందర్భంగా నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నరసరావుపేట పట్టణంలోని పట్టణంలోని 5వ వార్డు అనగా క్రిస్టియన్ పాలెం సంబంధిత సచివాలయంలో లి''జగనన్న సురక్ష''లి కార్యక్రమం ప్రభుత్వ అధికారులు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలతో కలసి ''జగనన్న సురక్ష'' క్యాంపుని నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆదాయ, కుల, జనన మరణ, తదితర 11 రకాల సర్టిఫికెట్లను పైసా ఖర్చు లేకుండా లబ్ధిదారులకు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. ఈ రోజు 5వ వార్డులోని క్రిస్టియన్ పాలెం సచివాలయంలో 1417 మంది వివిధ రకాల అర్జీలు ధరఖాస్తు చేసుకోగా, అందులో 1275 మందికి ఈ రోజు గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారి చేతులు మీదగా పంపిణీ చేశారు మిగిలినవారికి కూడా సహేతుకమైన వివరణతోపాటు ధ్రువీకరణ పత్రాలు అందించడానికి సాధ్య సాధ్యాలను పరిశీలించాలని సూచించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని అడిగి తెలుసుకున్నారు, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారికి వివరించి, ప్రజలను ఆప్యాయంగా పలకరించి వారిని కలుసుకోవడంతో పాటు, వారు పొందుతున్న లబ్ధి నమాచారంతో కూడిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు..''గడప గడపకు మన ప్రభుత్వం'' ముఖ్య ఉద్దేశం పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు అర్హత ఉన్న వారు ఎవ్వరు కూడా సంక్షేమ పథకాలు కోల్పోకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి . ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోన్న పథకాల పై ప్రతి కుటుంబంతో మాట్లాడుతూ కరోనా కష్ట కాలంలో నూ ప్రజలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో సంక్షేమ పథకాలను ఎక్కడా ఆపలేదని..అమ్మఒడి, వైయస్సార్ పింఛన్ కానుక, వైయస్సార్ చేయూత వైయస్సార్ ఆసరా, వైయస్సార్ ఆరోగ్యశ్రీ, వాహనమిత్ర వైయస్సార్ వసది దీవెన, వైయస్సార్ విద్య దీవెన, పేదలందరికీ ఇల్లు వంటి సంక్షేమ పథకాలను లబ్దిదారులకు నేడుగా అందించడం జరిగింది అని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కుల,మత,పార్టీలకతీతంగా అర్హత ఉన్న పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు.మూడేళ్ల పాలనలో మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ నవరత్నాల రూపం లో ప్రవేశ పెట్టి అమలు చేసిన ఘనత సీఎం జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుంది.రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించే ఉద్దేశ్యంతో ఏర్పాటైన సచివాలయ వ్యవస్థ ద్వారా..ఏ సమస్యలు ఉన్న వెంటనే పరిష్కారం అవుతున్నాయని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల గురించి వాలంటీర్లు చక్కగా వివరించిలబ్ది చేకూరుస్తున్నారు. అంటూ.. సంతోషాన్ని వ్యక్తం చేసిన స్థానికులు. రాష్ట్రంలో ని అన్ని వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు ఆలోచించే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారిని కలకాలం ఆయనే ముఖ్యమంత్రి గా ఉండాలని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ఏదో ఒక పథకం ద్వారా ప్రతి గడపకు లబ్ది చేకూరిందని ఆనందం వ్యక్తం చేసిన లబ్ధిదారులు...ప్రజా సమస్యల పరిష్కారం కోసం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నామని, దీనికోసం వాలంటీర్లు, వార్డు, నరసరావుపేట మున్సిపల్ అధికారులు పనిచేస్తున్నా రని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నత అధికారులు కమిషనర్ గారు, ఎంఈ, డిఈ, ఏఈ , వివిధ శాఖల కార్పొరేషన్ చైర్మన్ లు, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల హిజ్రా, వార్డు ఇన్చార్జిలు, గృహసారధులు, సచివాలయ కన్వీనర్లు, మండల కన్వీనర్లు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండలం నాయకులు, కార్యకర్తలు, మహిళ అభిమానులు, పాల్గొన్నారు.

## అధికార ప్రభుత్వ పెద్దలకు అనేక సార్లు విన్నవించుకున్న ఫలితం శూన్యం: గోకవరం విఆర్ఎలు



గోకవరం జులై 21 ప్రజాపాలనమండల కేంద్రమైన గోకవరం తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో విఆర్ఓ. అటెండర్, వాచ్మెన్ ప్రమోషన్స్ ఇవ్వాలని, డిఏ రికవరీ నిలిపిన డిఏ తో కూడిన వేతనం అమలు చేయాలనే ప్రధాన డిమాండ్స్ పరిష్కారం కోసం దశల వారీ ఆందోళన చేయాలని ఎపి గ్రామ రెవెన్యూ సహాయక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమాన్ని విఆర్ఎ లందరూ జయప్రదం చేయుటకు గోకవరం మండల గ్రామ రెవెన్యూ సహాయకులు ఆందోళన చేస్తున్నారు.గత ఎన్నికల మందు ప్రతిపక్ష నేతగా ప్రస్తుత ముఖ్యమంత్రి ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు కాలేదు. నాలుగు సంవత్సరాలుగా వీఆర్ఎ సమస్యలను పరిష్కరించాలని అనేక సార్లు అధికారులకు ప్రభుత్వ పెద్దలకు విన్నవించినా ఫలితం శూన్యం, వైసిపి ప్రభుత్వం వచ్చాక విఆర్ఎలకు ఒక్క రూపాయి పెంచకపోగా వున్నటువంటి డిఏను కూడా కోత విధించింది. డిఏ రికవరీ ఆపాలని ఎన్ని సార్లు ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా ఏ మాత్రం కనికరించలేదు. గత్యంతరం కాని పరిస్థితుల్లో మరోదశ పోరాటం చేయాలని గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. అందరం ఐక్యంగా పోరాడి డిమాండ్ను సాధించుకోవాలని ఎపి గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం పిలుపునిస్తున్నది. ఉద్యమ కార్యాచరణ

1. జూలై 20, 21 తేదీలలో మండల కేంద్రాలతో దీక్షలు2. ఆగష్టు 7,8 తేదీలలో కలెక్టరేట్ల వద్ద దీక్షలు3. ఆగష్టు 23, 24 తేదీలలో విజయవాడలో రాష్ట్ర స్థాయి దీక్షలు4. ఆగష్టు 25 తేదీన జగనన్నకు నేరుగా చెబుదాం! చలో విజయవాడ వెళ్తామని వీఆర్ఏలు తెలిపారు

## 25న రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయండి - టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నిమ్మగడ్డ



గుడివాడ : వైసీపీ ప్రభుత్వ విద్యార్థి వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జూలై 25న విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని టిఎన్ఎస్ఎఫ్ కృష్ణజిల్లా అధ్యక్షులు నిమ్మగడ్డ సత్యసాయి అన్నారు. శుక్రవారం స్థానిక బైపాస్‌రోడ్డులోని వెనిగండ్ల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల పెంపుదలపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలలో ప్రభుత్వం నిర్దేశించిన ఫీజులు మాత్రమే వసూలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ అనుమతి లేని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు.ప్రభుత్వం వెంటనే విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలు తక్షణమే విడుదల చేసి, జీవో నెంబర్ 77ను రద్దు చేసి చదువుకునే ప్రతి విద్యార్థికి ఫీజు రియంబర్స్మెంట్ సౌకర్యాన్ని కల్పించాలి డిమాండ్ చేశారు. ఈ కార్యాక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో బీసీలు బతికే పరిస్థితి లేకుండా పోయింది




పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూలై 21 (ప్రజాపాలన ప్రతినిధి)నరసరావుపేట టీడీపీ వైసీపీ ఘర్షణలో గాయపడ్డ తెలుగుదేశం పార్టీ శ్రేణులను శుక్రవారం పరామర్శించిన మాజీ మంత్రులు కొల్లు రవీంద్ర, ప్రత్తిపాటి పుల్లారావు, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, నరసరావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ అరవింద్ బాబు. అనంతరం నియోజకవర్గ తెదేపా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ నరసరావుపేట ఘర్షణలో ఎమ్మెల్యే స్వయంగా పాల్గొన్నాడని, వైసీపీ అరాచకానికి నరసరావుపేట ఘర్షణ ఒక ఉదాహరణ మాత్రమేనని అన్నారు. పల్నాడులో వైసీపీ చేసే దారుణాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందని, మా వాళ్ళు కేసులు పెడితే కనీసం తీసుకోవడం లేదన్నారు. టీడీపీ శ్రేణుల తలకాయలు పగిలినా వైసీపీ శ్రేణుల పై దొమ్మి కేసులు పెడుతున్నారని, రాష్ట్రంలో బిసిలు బ్రతికే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. మాచర్లలో మా పార్టీకి చెందిన బిసి వ్యక్తిని పట్టపగలే గొంతు కోసి చంపారన్నారు. రాష్ట్రంలో పోలీసులు పూర్తిగా చేతకాని వారిలా మారిపోయారన్నారు. పల్నాడులో బీసీల పై జరుగుతున్న దాడుల గురించి ఒక బిసి మంత్రి విడుదల రజిని మాట్లాడలేదని, అన్ని వ్యవస్థలను సీఎం చేతిలో పెట్టుకుని ఒక నియంతలా వ్యవహరిస్తున్నారన్నారు. వైసీపీ వర్గీయుల పై చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తాం అని అన్నారు. నరసరావుపేట టీడీపీ ఇంచార్జి చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వచ్చే ఎన్నికల్లో గెలవడు అనే అక్కసుతో ఇలాంటి దాడులకు తెగబడుతున్నారని, చల్లా సుబ్బారావు ఎమ్మెల్యే అనుచరులు రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నప్పుడు పట్టుకున్నాడనే అతన్ని టార్గెట్ చేశారన్నారు. వైసీపీ శ్రేణుల దాడిలో ప్రధాన పాత్ర పోలీసులదేనని, నరసరావుపేటలో నాలుగేళ్ళుగా ఎన్నో అక్రమాలను ఎదుర్కొన్నాం అని అన్నారు. ఎమ్మెల్యే ఇక రోజులు లెక్కపెట్టుకోవాలని అన్నారు. మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ పల్నాడు ఎస్పీ తీరు నేరస్తులను వదిలిపెట్టి బాధితుల పైనే హత్యాయత్నం కేసులు పెట్టేలా ఉందన్నారు. దళితులను అసభ్యకరంగా తిట్టి కొట్టినా సరే, కనీసం పిర్యాదు ఇస్తే తీసుకునే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. అరాచకాలు ప్రశ్నించినందుకు మా వాళ్ల పై దాడులు చేస్తున్నారని, పల్నాడులో బిసిలను వైసీపీ నేతలు ఊచకోత కోస్తున్నారన్నారు. ప్రభుత్వం మారిన వెంటనే వైసీపీ హయాంలో పోలీసులు ఎక్కడెక్కడ ఏ తప్పులు చేశారో వాటన్నింటినీ దర్యాప్తు చేసి కఠిన చర్యలు తీసుకుంటా%శీ% అని అన్నారు. లిటీడీపీ మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న మాట్లాడుతూ మా పార్టీ వ్యక్తుల మీద దాడి చేసి తిరిగి మా వాళ్ళ మీద హత్యాయత్నం కేసులు పెట్టడం దుర్మార్గం అని అన్నారు. అరవింద్ బాబు ఏప్పుడూ గొడవలు చేసే వ్యక్తి కాదని, ఎమ్మెల్యే భూదందలను మా పార్టీ సమర్ధవంతంగా ఎదుర్కొంటున్నందుకే మా పార్టీ వాళ్ల పై దాడులు చేశారన్నారు. నరసరావుపేట నియోజకవర్గంలో వైసిపి అరాచకాలకు అడ్డుఅదుపు లేకుండా పోయిందని, ఘటనా స్థలంలో ఉండి పోలీసులు చూస్తూ కూర్చున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు వేల్పుల సింహాద్రి యాదవ్, మానుకొండ శివప్రసాద్, కార్యదర్శులు తురక వీరాస్వామి, నల్లపాటి రాము, రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్, అధికార ప్రతినిధి ముత్యం శ్రీనివాసరావు, రాష్ట్ర సాధికార సమితి కన్వీనర్లు గుర్రపుశాల రామకృష్ణా, తుపాకుల అప్పారావు, ప్రసన్నాంజనేయరాజు, జిల్లా బిసి సెల్ అధ్యక్షులు మున్నా రాంబాబు, నాయకులు బండారుపల్లి సత్యనారాయణ, తిరుమలకొండ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్ ఘటనపై నిరసన



విశాఖపట్నం, ప్రజాపాలన ప్రతినిధి: మణిపూర్ లో ఆదివాసీల పై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలు దమనకాండ ను కండించుచూ ట్రైనింగ్ సెంటర్ వద్ద స్టీల్ ప్లాంట్ ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ ఆద్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమం అసోసియేషన్ అధ్యక్షు, ప్రధాన కార్యదర్శి బోండా తౌడన్న , బయ్యే మల్లయ్య ఆద్వురంలో భారీ గా ఉదయము 8 గంటల నుండి 9 గంటలు వరుకు , మణిపూర్ సి ఎం భాధ్యత వహించి రాజీనామా చేసి,రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేశారు, మణిపూర్ ఆదివాసీ పై దమన కాండకు బాధ్యులను ఖటి నంగా, శిషించాలని మారణ హోమం నీ కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆపాలని, బాధిత కుటుంబాలకు న్యాయం , వారికీ రక్షణ కల్పించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు: సి ఐ టి యు ప్రెసిడెంట్ వై టి దాస్, వై ఎస్ ఆర్ టి యు సి ప్రధాన కార్యదర్శి మస్తానప్ప, సి ఎఫ్ టి యు కర్రా ప్రకాష్, కె వి పి ఎస్ రాష్ట్ర నాయకులు టి చిరంజీవి , యుూజ్ ప్రధాన కార్యదర్శి కె పరందామయ్య, ఎస్ సత్యనారాయణ, ఎల్ వి రమణరావు, మోహన్ బాబు,దాసరి అప్పారావు, ఫణీంద్ర బాబు, కృష్ణ నాయక్ తదితరులు భారీగా పాల్గొన్నారు.

అసలు మణిపూర్లో ఏమి జరిగింది...?

కుకీల మహిళలను ఎందుకు అలా చేసారు..?కుకీ అనే గిరిజన తెగకు చెందిన రిజర్వేషన్లలో మైతీ అనే ఆధిపత్య కులం వారికి కూడా భాగం ఇవ్వాలని అక్కడి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది, దీనికి అక్కడ ఉన్న కుకీ ప్రజలు ఒప్పుకోలేదు నిరసనలు తెలియచేసారు.అది జీర్ణచుకోలేని వెయ్యిమంది మూక కుకీలు నివసించే గ్రామముపై దాడి చేసారు కనిపించిన ప్రతీ ఒక్కరిపై కత్తులతో కర్రలతో దాడి చేసారు, ఇళ్లలో దూరి ఆడవారిని చెరిచారు వాళ్ళ ఇల్లు బట్టలు తగులబెట్టారు పశువులను పంటను దోచుకున్నారు. ప్రాణభయంతో కుకీలు అడవిబాట పట్టి తలదాచుకున్నారు. అందులో 5మంది ప్రాణభయంతో పోలీసులను ఆశ్రయించారు .ఇది తెలుసుకున్న వెయ్యిమంది అల్లరి మూక పోలీస్ స్టేషన్ని చుట్టు ముట్టింది పోలీసుల ఎదురుగానే 5మందిలో ముగ్గురు స్త్రీలను మానభంగం చెయ్యబోయారు అందులో ఒక అమ్మాయి తండ్రి అడ్డుకున్నాడని అతడిని పోలీసుల ముందే కొట్టి చంపేసారు,
క్షణాలలో ఆ అమ్మాయి తమ్ముడిని కూడా చంపేసారు.ఒకరు ఇద్దరు కాదు ఒకరి తరువాత మరొకరు ఆ ముగ్గురు అమ్మాయిలపై అత్యాచారం చేసారు.అదీ చాలక బట్టలు లేకుండా ఊరంతా తిప్పారు.ప్రాణాలు కాపాడుకోవడానికి బట్టలు లేకుండానే పరుగులు తీసారు, కొన్ని రోజుల తరువాత భయటకు వచ్చి ఆ అల్లరిమూకపై ఫిర్యాదు చేసారు.విషయం తెలుసుకున్న అల్లరి మూక అమ్మాయిలను నగ్నంగా చేసి ఊరేగించి వీడియోలు భయట పెట్టారు.అదీ చాలదన్నట్టు అందులో ఇద్దరిని చంపేసారు.ఇదంతా పోలీసుల ఎదురుగానే జరిగిందిజరిగి కూడా రెండు నెలల పైనే అవుతుంది. అయిన దోషులను ఇప్పటికి పట్టుకోలేదు.సోషల్ మీడియాలో విషయం వైరల్ అయ్యేసరికి కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు స్పందించింది ఒకవేల వీడియో భయటకు రాకపోతే..? తలచుకుంటేనే గుండె పగిలిపోతుంది.ఇంత జరిగినా బాధితులనే నిందితులుగా చూపించే ప్రయత్నం చేస్తున్నారు.పైన మ్యాటర్ నేషనల్ మీడియాలో వచ్చిందే రాసాను.
మేలుకో భారతీయుడా
నీ భారతీయత సాటి మనిషిని ప్రేమించడంలో చూపించు.

## తెదేపా ఆధ్వర్యంలో మహిళాశక్తి కార్యక్రమం



మొగల్తూరు, జూలై 21 (ప్రజాపాలన ప్రతినిధి) :నరసాపురం నియోజకవర్గంలోని మొగల్తూరు మండలం కోమటితిప్ప గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మహాశక్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి, పలువురు నియోజకవర్గ మహిళా నాయకులు పాల్గొని గ్రామంలోని ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ మహిళా మేనిఫెస్టోను మహిళలకు వివరించారు. తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటుంటే వారందరికీ ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు చొప్పున ఇవ్వడం జరుగుతుందని, ఆడబిడ్డ నిధి నుండి 18 ఏళ్ల నిండిన ప్రతి మహిళకు నెలకు 15 వందల రూపాయలు అందజేస్తామని, దీపం పేరుతో ప్రతి ఇంటికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని అమలు చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మొగల్తూరు మండల అధ్యక్షుడు గుబ్బల నాగరాజు, మహిళా నేతలు పాల దుర్గాభవాని, బస్వాని నాగమణి, గుడాల సునీత, కొలచన పద్మ, యూనిస్ బేగం, తిరుమాని చక్రవర్తి, మహా లక్ష్మణరావు, బండి సత్యనారాయణ, పోత్తూరి శ్రీనివాసరాజు, కాసులు, జోగి పండు, శ్యామ్ కుమార్ రాజు, కుక్కల రవి, బొడ్డు సాంబమూర్తి, జక్కంశెట్టి బాలాజీ, పాల రాంబాబు, పంపన భగవాన్, పితాని శేఖర్, జక్కంశెట్టి ఏసు, పాల గోపాలం, జక్కం శ్రీమన్నారాయణ, సంకు భాస్కర నాయుడు, భూపతి బాబ్జి, భోగిరెడ్డి ముత్యం తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణ మధ్యరైల్వే పరిధిలోని 4 రైల్వే స్టేషన్లలో రైలు ప్రయాణీకులకు చవక ధరలో ఆహారం అందజేత




హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి):దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని 4 రైల్వే స్టేషన్లలో రైలు ప్రయాణీకులకు చవక ధరలో ఆహారం అందజేస్తున్నామని తెలిపారు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్, ముఖ్య ప్రజా సంబంధాల అధికారి సి. హెచ్. రాకేష్.తొలుత ఈ సదుపాయం హైదరాబాద్, విజయవాడ గుంతకల్లు, రేణిగుంట రైల్వే స్టేషన్లలో ఈ భోజనాన్నిఅందిస్తున్నామన్నారు.ఇది ముఖ్యంగా జనరల్ కోచ్ లలో ప్రయాణించే రైలు ప్రయాణీకులకు సరసమైన, నాణ్యమైన మరియు పరిశుభ్రమైన ఆహారం అందజేయబడుతుందని,రైలు ప్రయాణీకులకు నాణ్యమైన, సరసమైన మరియు పరిశుభ్రమైన భోజనాన్ని అందించే ఉద్దేశంతో "ఎకానమీ మీల్స్" ను భారతీయ రైల్వే ప్రవేశపెట్టిందన్నారు. ఇందులో భాగంగా రైలు ప్రయాణీకులకు ముఖ్యంగా జనరల్ కోచ్ లలోప్రయాణించే వారికి సరసమైన ధరలో రెండు రకాల భోజనాన్ని అందజేస్తారని,మొదటి రకం ఎకానమీ భోజనం 20 రూపాయలకు, రెండవ రకం కాంబో భోజనం 50 రూపాయలకు లభిస్తుందన్నారు.ఈ ఎకానమీ మీల్ రైల్వే స్టేషన్లలో ఉన్న ఐ.ఆర్.సి.టి.సీ (ఇండియన్ రైల్వే టూరిజం మరియు క్యాటరింగ్సర్వీస్) రిఫ్రెష్మెంట్ రూమ్ యొక్క కిచెన్ యూనిట్లు, జన్ ఆహార్ సర్వీస్ కౌంటర్ల ద్వారాఅందించబడుతున్నాయని తెలిపారు. జనరల్ కోచ్ ల సమీపం లో ప్లాట్ఫారమ్ ఈ సర్వీస్ కౌంటర్లు ఉంటాయని, తద్వారా అధికసంఖ్యలో ప్రయాణికులు ఈ సేవలను వినియోగించుకోవచ్చన్నారు.అధీకృత విక్రేతలు సర్వీస్ కౌంటర్ల ద్వారా ప్రయాణీకులకుఎకానమీ భోజనం విక్రయిస్తారని,మొదటగా దక్షిణ మధ్య రైల్వేలో ప్రయాణీకులకు ఈ భోజనాన్ని అందించడానికి నాలుగు స్టేషన్లుగుర్తించబడగా,వీటిలో హైదరాబాద్, విజయవాడ, రేణిగుంట, గుంతకల్ రైల్వే స్టేషన్లు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమం ఇప్పటికేజోన్లోని మొత్తం 4 స్టేషన్లలో అమ్మకాలను ప్రారంభించిందని,రైల్వే మంత్రిత్వ శాఖ జనరల్ కోచ్ లలో ప్రయాణించే రైలుప్రయాణికులకు సరసమైన, నాణ్యమైన భోజనాన్ని అందించడానికి చొరవను చేపట్టింది. మెనూలో సౌత్ఇండియన్ ఆహార పదార్థాలు కూడా ఉన్నాయన్నారు.దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ఎకానమీ భోజన సదుపాయం సాధారణ ప్రయాణీకులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.

## భవిష్యత్తుకు గ్యారెంటీ' చంద్రబాబు వల్లే

### మార్నింగ్ టీ విత్ నల్లపాటి" కార్యక్రమం విజయవంతం



పల్నాడు జిల్లా .నరసరావుపేట. జూలై 21 (ప్రజాపాలన ప్రతినిధి.): తెలుగుదేశంపార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "భవిష్యత్తుకు గ్యారెంటీ" మినీ మ్యానిఫెస్టో నినాదం నరసరావుపేట ప్రజల్లో చాలా బలంగా వినిపిస్తుంది. గత కొద్ది రోజులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్రప్రసాద్ (రాము) "మార్నింగ్ టీ విత్ నల్లపాటి" అనే కార్యక్రమం ద్వారా నరసరావుపేట నియోజకవర్గంలో భవిష్యత్తుకు గ్యారెంటీ మ్యానిఫెస్టోను వినూత్న రీతిలో ప్రజలకు చేరువ చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుంది. గ్రామాల్లో అయినా, పట్టణంలో అయినా ప్రజలు పొద్దునే టీ స్టాల్స్ఉదయం వద్ద సమావేశం అవుతుంటారు కాబట్టి.. అక్కడికే నేరుగా వెళ్లి ప్రజల్ని కదిలించే ప్రయత్నం చేస్తున్నారు నల్లపాటి రాము. దీనిలో భాగంగా శుక్రవారం పట్టణంలోని ప్రకాశ్ నగర్ లోని రిక్షా సెంటర్ నుండి టీడీపీ సీనియర్ నాయకులు పూదోట రాయన్న నివాసం వరకు ఆయన పర్యటించారు. టీ స్టాల్స్ వద్ద ప్రజలకు స్వయంగా టీ అందించడంతో పాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలతో కలిసి 'భవిష్యత్తుకు గ్యారెంటీ'పై సంపూర్ణ అవగాహన కల్పించే కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేసారు.

## వరద ఉధృతిని పరిశీలించిన జిల్లా ఎస్పీ



నరసాపురం, జూలై 21(ప్రజాపాలన ప్రతినిధి) :ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో గోదావరికి వరద నీరు చేరడంతో ప్రజలను అప్రమత్తం చేసేందుకు పోలీసు శాఖ తరపున భద్రతా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ యు.రవిప్రకాష్ తెలిపారు. శుక్రవారం పట్టణ పరిధిలోని పొన్నపల్లి, వలందర రేవు, నరసాపురం మండలం నవరసపురం గ్రామం, గోదావరి పరివాహక ప్రాంతాలలో పోలీసు అధికారులతో కలిసి జిల్లా ఎస్పీ యు. రవిప్రకాష్ పర్యటించారు. గోదావరి వరద ఉధృతిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ వరదనీటి ప్రభావంతో గోదావరి నీటి మట్టం పెరుగుతుందని రానున్న 24 గంటలలో వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉండటంతో లోతట్టు ప్రాంతాల్లో పర్యటించామని తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను పోలీసులు అప్రమత్తం చెయ్యడంతో పాటు రివర్ బండ్ల సామర్థ్యం బలహీనంగా ఉన్న ప్రదేశాలలో ముందస్తుగా కన్జర్వేన్సీ శాఖతో మాట్లాడి ఇసుక బస్తాలు సిద్ధం చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. లంక గ్రామాలు, లోతట్టు, గోదావరి పరివాహక గ్రామాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవసరం అయిన చోట ప్రజలు సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని ఏ విధమైన నష్టం జరగకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డీఎస్పీ కె.రవి మనోహరాచారి, సిఐలు జి.శ్రీనివాస యాదవ్, వి.సురేష్ బాబు, యస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా స్పందన: డిప్యూటీ కలెక్టర్ శివ నారాయణ

మచిలీపట్నం, కలెక్టరేట్ జులై 21: :ప్రజాపాలన :ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా



స్పందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని కెఆర్ఆర్సి ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ శివ నారాయణ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ పి రాజాబాబు వారి ఆదేశాల మేరకు ఉద్యోగుల కోసం ప్రత్యేక స్పందన కార్యక్రమం ఆయన నిర్వహించి వివిధ శాఖల ఉద్యోగుల నుండి వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు ముందుకు వచ్చిందన్నారు. ఇందుకోసం జీవో నంబరు1233 సాధారణ పరిపాలన శాఖ తేదీ 24-6-2023 జారీ చేసిందన్నారు. ఈ ఉత్తర్వుల ప్రకారం ప్రతి నెల మూడవ శుక్రవారం ప్రత్యేక స్పందన కార్యక్రమం నిర్వహించి ఉద్యోగుల నుండి వినతి పత్రాలు స్వీకరించి వాటిని జగనన్నకు చెబుదాం పోర్టల్లో అప్లోడ్ చేస్తామని సంబంధిత శాఖలు తగిన చర్యలు తీసుకుని వాటిని పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. ప్రస్తుతానికి ఒక రిజిస్టర్లో వచ్చిన దరఖాస్తులన్నీ నమోదు చేసి జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకుని వెళ్లి సంబంధిత అధికారులకు తగిన చర్యలు చేపట్టుటకు పంపడం జరుగుతుందని వివరించారు.ఆ ప్రకారం మధ్యాహ్నం వరకు 12 వినతి పత్రాలు అందాయన్నారు. . ఎక్కువగా వ్యక్తిగత అర్జీలు అందాయన్నారు. ఏపీ రివైజ్డ్ నేషనల్ టి .బి.కంట్రోల్ ప్రోగ్రాం కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం తరపున జిల్లా యూనిట్ ఉద్యోగులు తాము 2-6- 2014 తేదీ నాటికి ఐదు సంవత్సరాల సర్వీసును పూర్తి చేశామని తమ సర్వీసులను కూడా క్రమబద్ధీకరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి జీవి ప్రసాద్ కలెక్టరేట్ తహసిల్దార్ ఏపీ ఆర్ ఎస్ ఏ జిల్లా అధ్యక్షులు టీవీ సతీష్ పాల్గొన్నారు

## పారిశుధ్య పనుల పై అధికారులు దృష్టి సారించాలి: కొప్పాక జవహర్



ప్రజాపాలన ప్రతినిధి కొవ్వూరు: తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం, కొవ్వూరు మండలం ఆరికరేవుల గ్రామములో 5 కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ తెలుగుదేశం పార్టీ హామీలుగా ఇస్తున్న పథకాలను కొవ్వూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్.ఎల్.ఏ అభ్యర్థి ఆశావాహులు కొప్పాక జవహర్ విజయానంద కుమార్ గ్రామ ప్రజలకు వివరించుట జరిగింది. వర్షాకాలం వర్షాలు విస్తారంగా పడుతుండటంతో వైరస్, అంటువ్యాధులు అధికముగా వ్యాప్తి చెందుతాయని ప్రజలు భయభ్రాంతులకు గురి అగుతున్నారు. గ్రామాలలో పారిశుధ్య పనులు పూర్తిగా క్షీణించాయి. జగన్ ప్రభుత్వ పాలనలో గ్రామీణభివృదిపై పూర్తి నిర్లక్ష్యం వహించుట జరిగింది. కావున వర్షాకాలం రీత్యా డ్రెయిన్లలలో మురికినీటి పారుదల సక్రమంగా నిర్వహించాలని , దోమల నివారణకు ద్రావణాన్ని ఎక్కువగా పిచికారీ చేయాలని, మురికివాడలలో బ్లీచింగ్ చల్లించాలని, పిచ్చి మొక్కలు తొలగించి పారిశుధ్య పనులు చేపట్టి ప్రజారోగ్యం పట్ల పంచాయితీ అధికారులు దృష్టి సారించాలని కోరడం జరిగింది.. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ పెద్దలు కార్యకర్తలు, ప్రజలు పాల్గొనడం జరిగింది.

## మహిళా పోలీసులను బూత్ లెవెల్ అధికారులుగా తొలగించండి: మండల టిడిపి నాయకులు



కారంపూడి.. జులై21..ప్రజాపాలన... ప్రతినిధి..:పట్టణంలోని మండల తాసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ఈ నెల 21 వ తారీఖు నుంచి జరుగుతున్న ఓటర్ల వెరిఫికేషన్ లో భాగంగా కారంపూడి మండలం లోని కొన్ని బూత్ లకు మహిళా పోలీస్ లను బూత్ లెవల్ అధికారులు గా నియమించడం పైన అభ్యంతరం తెలుపుతూ మండల టీడీపీ నాయకులు తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లి డిప్యూటీ తహశీల్దారు కీర్తి స్రవంతికి మెమొరాండం ఇచ్చారు.డిప్యూటీ తహశీల్దార్ మాట్లాడుతూ మీ అభ్యంతరాలను ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకు వెళ్లి వారి సూచనల మేరకు నిర్ణయం తీసుకుంటాం అని అన్నారు.బూత్ లెవల్ అధికారుల లిస్ట్ ఇవ్వమని టీడీపీ నాయకులు అడగగా రెండు రోజుల్లో మార్పులు చేసిన జాబితా వస్తుందని రాగానే ఇస్తామని తెలిపారు.ఇంటింటి ఓటర్ వెరిఫికేషన్ లో టీడీపీ తరపున ప్రతినిధులు పాల్గొంటాం అని అడగగా పై అధికారులను సంప్రదించి మీకు సమాచారం అందచేస్తాము తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు ఉన్నం లక్ష్మీనారాయణ,జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్,మాజీ పార్టీ అధ్యక్షులు చప్పిడి రాము,పట్టణ అధ్యక్షులు కటికాల బాలకృష్ణ,మాజీ ఉప ఎంపీపీ చావా వీరాంజనేయులు,తండా మస్తాన్ జాని,బత్తుల హరి,కొదాటి ప్రభాకర్, బాలూ నాయక్ ,వేముల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల ఉజ్వల భవిష్యత్ జగనన్నతోనే సాధ్యం : ఒమ్మి రఘురామ్




జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదల పక్షపాతి అని, పేదలను ఆదుకోవడం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు పరుస్తూ వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తూ పేద ప్రజల ఉజ్వల భవిష్యత్ కోసం అహర్నిశలు కష్టపడుతున్నారని వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామచంద్రాపురం పార్టీ పరిశీలకులు ఒమ్మి రఘురామ్ అన్నారు. ఈరోజు జగ్గంపేట మండలం రామవరం గ్రామ సచివాలయం 2 లో జగ్గంపేట ఎంపీడీఓ వసంతకుమార్ అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్షా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో జగన్ సురక్షా కార్యక్రమం ఏర్పాటు చేశారని, దీని మీద అందరికీ అవగాహన కల్పించి ప్రజా సమస్యలు జగనన్నకు చెబుదాం 1902 లో నమోదు చేయించాలని కోరారు, వాలంటీర్లు ఇంటింటి సర్వే నిర్వహించి, సురక్షా లక్ష్యం తెలియజేసి ఈ కార్యక్రమం ఏర్పడిన లక్ష్యం నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురికి వివిధ రకాల సేవలకు చెందిన ధ్రువపత్రాలు ఉచితంగా పంపిణీ చేశారు. జగనన్న ఇచ్చిన హామీలలో 97.5% హామీలు నెరవేర్చారని, పేదల ఆత్మ గౌరవం కాపాడిన ముఖ్యమంత్రి గా చరిత్రలో నిలిచిపోతారన్నారు, ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు,ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, గ్రామస్థులు, వై యస్ ఆర్ సీ పీ నాయకులు,మండల పార్టీ అధ్యక్షులు ఒంటిపల్లి రామన్న దొర,మండల సేవాదళ్ అధ్యక్షులు కిలపర్తి వీరబాబు,నీలపల్లి అప్పారావు,పచ్చిపులుసు వీరబాబు,ధనకొండ నాగేశ్వరరావు, దత్తి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు

# సభ్య సమాజం తలదించుకునేలా మణిపూర్ హింసకాండ తీరు

విజయవాడ ప్రజా పాలన ప్రతినిధి : గగనయానం పేరుతో చంద్రమండలాన్ని సైతం అందుపుచ్చుకున్న భారతదేశంలో సభ్య సమాజం తలదించుకునేలా మణిపూర్ లోని ఇద్దరు స్త్రీలను నగ్నంగా ఊరేగించి వారిని మానభంగం చేసి తగులు పెట్టిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నట్లు హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నేషనల్ చైర్మన్, డాక్టర్ ఉన్నం జ్ఞాన సుందరి ఒక ప్రకటనలో తెలియజేశారు. మణిపూర్ లోని రెండు జాతుల మధ్య వైరాన్ని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నడపబడుతున్న కేంద్ర ప్రభుత్వం మతపరమైనదిగా మార్చి చోద్యం చూస్తూ ఊరుకుంటున్నారని ఆమె తీవ్రంగా దుయ్యబట్టారు. కేవలం 34 లక్షల మంది నివసిస్తున్న మణిపూర్ రాష్ట్రాన్ని రావణా కాష్టం లాగా మార్చి అక్కడి గిరిజనులను చర్చిలను తగలబెట్టడాన్ని ఆమె తీవ్రంగా గర్హించారు. స్త్రీలను గౌరవించని సమాజాలు రాతియుగంలో కూడా ఉండబోవు అని, నాగరిక సమాజానికి ఇటువంటి చేష్టలు తలదించుకునేలా ఉన్నాయని ఇటువంటి అనాగరిక చర్యలను ప్రతి ఒక్కరు ముక్తకంఠంతో ఖండించాలని ఆమె ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి శాంతి కమిటీలను స్థాపించి తద్వారా ప్రజలలో గూడు కట్టుకుని ఉన్న అభద్రతా భావాన్ని తొలగింప ప్రయత్నించాలని ఆమె డిమాండ్ చేశారు. “యత్రనార్యస్తు పూజ్యంతే రమంతే తత్రదేవతః” అని ఒకపక్క చెబుతూనే మరొక పక్క “న స్త్రీ స్వాతంత్ర్య మర్హతి” అని చెప్పిన మనువాదుల మనోభావాలను ఈ దేశంలోని ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవాలని, స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు అయినప్పటికీ ఇలాంటి దురాగతాలు జరగటం సమాజానికి సిగ్గుచేటని, ఆధునిక ప్రపంచం ముంగిట భారతదేశ పరువు ప్రతిష్టలు ఈ సంఘటనతో మంట మంటగలిశాయి అని ఆమె ఆక్రోశించారు. అటువంటి అనాగరికులను కఠినంగా శిక్షించాలని భవిష్యత్తులో ఇటువంటి చర్యలు జరగకుండా చూడవలసిన బాధ్యత స్థానిక ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాలదే నని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిలర్ పీపుల్ నేషనల్ చైర్మన్ యు డాక్టర్ జ్ఞాన సుందరి అన్నారు.

## ఓటర్ జాబితా పరిశీలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా జగ్గంపేట జులై 21:ఓటు మన బాధ్యత... ఓటుతో భద్రత....ఓటుతోనే భవిష్యత్తుకు భరోసా! అని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అన్నారు.జూలై 21వ తేదీ నుంచి నెల రోజుల పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్ల జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం జరుగనుంది. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి వచ్చి ఓటర్ వెరిఫికేషన్ చేపడతారు. ఈ సందర్భంగా మీ ఓటు ఉందో లేదో చెక్ చేసుకోండి. ఓటు లేకపోతే తక్షణమే ఓటరుగా మీ పేరు నమోదు చేసుకోండి. అని జ్యోతుల నెహ్రూ మీడియా ద్వారా పిలుపునిచ్చారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికీ రానున్న బీఎల్‌వోలు వస్తారని 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగేలా చూసుకోవాలన్నారు. 2024 జనవరి 1వ తేదీకి 18 ఏళ్లు నిండనున్న వారికి కూడా ఓటుహక్కుకల్పించబడుతుందనిఓటరు జాబితాలో డబుల్ ఎంట్రీలు..నకిలీ ఓట్ల గుర్తింపు,చనిపోయిన వారి ఓట్ల తొలగింపు, వందేళ్లు వయస్సు పైబడిన వారిని గుర్తించడం, డోర్‌నంబర్లు లేకుండా ఉన్న, ఒకే డోర్ నంబరుపై పదుల సంఖ్యలో ఉన్న ఓట్లు పరిశీలన, సర్వీసు ఓటర్లు(మిలటరీ), ఎన్‌ఆర్‌ఐ ఓటర్ల వివరాలను సరిచేయడం, దీర్ఘ కాలంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి ఓట్లను వారి అభీష్టం మేరకు ఏ ప్రాంతంలో ఉంచాలో కనుక్కుని అక్కడ జాబితాలో ఉంచడం. ఒక బూత్‌లో సరాసరి 1,500 ఓట్లకు మించి ఉంటే కొత్త బూత్‌కు సిఫార్సు చేయడం. పేర్లు, నియోజకవర్గాలు, చిరునామాలు, ఫోన్ నంబర్లు, ఫొటో గుర్తింపు కార్డులు మార్పులు, చేర్పులు తప్పుఒప్పులు సరిచేయడం, ఓటర్ల అభ్యర్థన మేరకు ఒక చోటు నుంచి మరో చోటుకు మార్చడం. వంటి అంశాలను పరిశీలించాలన్నారు. జగ్గంపేట గ్రామంలో జోరుగా ఓటర్ జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం జోరుగా సాగుతుంది. తెలుగుదేశం పార్టీ బూత్ కమిటీ ఇన్చార్జిలు వై బోగుల కొండబాబు యాదవ్ యాదవ్. కొండ్రోతు శ్రీను, యూనిట్ ఇంచార్జ్ మారిసెట్టి గంగా తదితరులు బూత్ లెవెల్ ఆఫీసర్ తో కలిసి ఇంటింటికి తిరుగుతూ ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్త్రీలకు ఇచ్చే గౌరవం ఇదేనా..?



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి : జగ్గంపేట జూలై 21: స్త్రీలకి ఇచ్చే గౌరవం ఇదేనా అని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా సౌత్ ఇండియా ఆర్గనైజింగ్ కార్యదర్శి పులి ప్రసాద్ అన్నారు మణిపూర్ సంఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఎక్కడ స్త్రీ పూజింపబడుతుందో అక్కడ దేవతలు కొలువై ఉంటారు అనేది ఆర్యోక్తి స్త్రీలను పూజింపడంలో భారతదేశ ప్రథమ స్థానంలో ఉంటుందనిప్రజాస్వామ్య దేశంలో ఇంత దారుణమైన సంఘటనలు జరగడం బాధాకరం మహిళల రక్షణ కోసం ఎన్నో చట్టాలు తీసుకొస్తూ ఉన్నారు పేరుకే ప్రజలను మేప్పించడానికి తప్పించి ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్లే మహిళలపై రోజురోజుకు అత్యాచారాలు జరుగుతూ ఉన్నవి మణిపూర్ రాష్ట్రంలో మహిళలను వివస్త్రాలు చేసి అతి దారుణంగా హింసిస్తూ పురవీధులలో నడిపిస్తు అడ్డుకున్నటు వంటి తండ్రిని కొడుకును చంపినటువంటి సంఘటన యావత్ భారతదేశం తలదించుకునేలా చేసింది సంఘటన జరిగి రెండు నెలలు కావస్తున్న మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్నెట్లో వైఫైలు నిలిపివేసి సంఘటన బయటకు రాకుండా చేసినారు అంటే రాష్ట్ర ప్రభుత్వం యొక్క ప్రోత్సాహం ఎక్కువగానే ఉన్నది రోజు రోజుకి ఇటువంటి సంఘటనలు జరుగుతుంటే ప్రభుత్వాలు కంటి తుడుపుగా చేస్తున్నాయి తప్పించి కఠినమైన చర్యలు తీసుకోవడం లేదు భారతదేశం స్త్రీలను గౌరవించడంలో ఎంతో గొప్పదని గొప్పలను చెప్పుకోవడం తప్పించి మహిళలపై రోజురోజుకు హత్యలు అత్యాచారం జరుగుతూనే ఉన్నవి మణిపూర్ ఘటనలో ఇద్దరు పురుషులను హతమార్చి స్త్రీలను వివస్త్రాలు చేసి నగ్నంగా ఊరేగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పులి ప్రసాద్ డిమాండ్ చేశారు.

## ఒమ్మంగిలో జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పర్వత




జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి:కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణ చంద్రప్రసాద్ కి మండల జెసిఎస్ ఇంచార్జి రామిశెట్టి చినబాబు,వైస్సార్సీపీ నాయకులు రామిశెట్టి నాని, మామిడి నరసింహమూర్తి ఘన స్వాగతం పలికారు.అధికారులు సిద్ధం చేసిన పలు రకాల ధ్రువపత్రాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పర్వత మాట్లాడుతూ దేశ చరిత్రలోనే వెనుకంజ వేయకుండా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్మోహన్రెడ్డి కె దక్కుతుందన్నారు. సంక్షేమ పథకాల బ్రాండ్ అంబాసిడర్ సీఎం జగన్మోహన్రెడ్డి అని ఆయన కొనియాడారు.ప్రస్తుత పథకాలు అమలు కావాలంటే మరోకసారి సీఎం జగన్మోహన్రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో పి.గోపాలకృష్ణ,ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్,వైస్ ఎంపీపీ బంక్ శ్రీను,వైస్సార్సీపీ నాయకులు సేరు కృష్ణ,గంటా చంటిబాబు,పినిశెట్టి ప్రకాష్,జయశేఖర్,మండల అధికారులు, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు

# ‘జగనన్న సురక్ష ‘తో వైయస్సార్సీపి ప్రభుత్వం గొప్ప చరిత్ర సృష్టించింది

## నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

పల్నాడు జిల్లా .నరసరావుపేట. జూలై 21 (ప్రజా పాలన ప్రతినిధి.): సంక్షేమ పథకాలు అందుకోవడంలో అర్హులు ఎవరూ మిగిలిపోరాదన్న లక్ష్యంతో ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సేవలు సులభంగా అందాలనే ఆకాంక్షతో... జగనన్న సురక్ష అని నరసరావుపేట సభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ‘జగనన్న సురక్ష’ కార్యక్రమం అపూర్వ రీతిలో ప్రజలకు ప్రభుత్వ సర్వీసులను అందించి రికార్డుగా నిలిస్తోంది. జగనన్న సురక్ష కార్యక్రమానికి సంబంధించిన వివరాలను మీడియాతో పంచుకోవడానికి ఈ సమావేశం ఏర్పాటు చేశాం. ప్రజలకు అవసరమైన సేవలు అందించే ఇలాంటి కార్యక్రమాలతో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం గొప్ప చరిత్ర సృష్టించినందుకు చాలా సంతోషంగా ఉంది.పల్నాడు జిల్లా మాచర్ల గౌరవ శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి , నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి , అమరావతి గౌరవ శాసనసభ్యులు నంబూరి శంకర్ రావు , గురజాల గౌరవ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి , ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి , ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ , వినుకొండ గౌరవ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు , పరిశీలకులు ఆతుకూరి ఆంజనేయులు పాల్గొన్నారు. గత ప్రభుత్వాలు ఇలాంటి రికార్డులు కాదు కనీసం అలోచించిన దాఖలాలు లేవు. జగనన్న సురక్ష తరహా కార్యక్రమాలను ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని భావిస్తున్నాయి. అటువంటి వారికి మన రాష్ట్ర ప్రభుత్వం ఒక ఉదాహరణగా నిలిచింది.జగనన్న ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లిజగనన్న సురక్షలి కార్యక్రమాన్ని జూన్ 23, 2023న సీఎం జగన్ లంఛనంగా ప్రారంభించారు. సంక్షేమ పథకాలు, డాక్యుమెంట్/సర్టిఫికెట్ జారీ, ఫోన్ నెంబర్ కు ఆధార్ లింక్ లేదా ప్రభుత్వ పథకాలు సేవలు అందుకోవడంలో ఉన్న సమస్యలను పరిష్కరించడం కోసం లిప్రతి కుటుంబాన్ని సంప్రదించి, వారు ఏవైనా సమస్యలను ఎదుర్కొంటున్నారా అని అడిగి పరిష్కరించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని ఆదేశించింది. మొట్ట మొదటి జగనన్న సురక్ష శిబిరం జూలై 1 వ తేదీన ప్రారంభం కాగా నేటికి విజయవంతంగా 2 వారాలు పూర్తి చేసుకుంది. ప్రజలకు అవసరమైన ధృవపత్రాల జారీలో ఇప్పటికే సగం మైలు రాయిని ఆదిగమించిన ఈ కార్యక్రమ విశేషాలను మీడియా ద్వారా ప్రకటిస్తున్నందుకు గర్వపడుతున్నాం. సంక్షేమ పథకాలు అందుకోవడంలో అర్హులు ఎవరూ మిగిలిపోరాదన్న లక్ష్యంతో ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సేవలు సులభంగా అందాలనే ఆకాంక్షతో చేపట్టిన ఈ జగనన్న సురక్ష కార్యక్రమం సరికొత్త రికార్డు సృష్టించింది.జూలై 1 నుంచి ప్రారంభమైన జగనన్న సురక్ష శిబిరాలు ఇప్పటివరకు 15,004 సచివాలయాలకు గాను ప్రభుత్వం లి10,700 సచివాలయాల పరిధిలో శిబిరాలులి నిర్వహించింది. ఈ శిబిరాల ద్వారా 27 లక్షల(27,32,866) ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు, 24 లక్షల (24,46,599) ఆదాయ ధృవీకరణ పత్రాలు, 3,159 ఓబీసీ సర్టిఫికెట్లు, 5,199 ఫ్యామిలీ సర్టిఫికెట్లు జారీ అయ్యాయి.రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న సురక్ష కోసం సర్వే చేయబడిన లిమొత్తం 1.17 కోట్ల కుటుంబాలకు గాను, 57.3 లక్షల కుటుంబాలకు ధ్రువ పత్రాలు అందించి నేరుగా ప్రయోజనంలి చేకూర్చాము..జూలై 18న ఒకే రోజులో 6,87,863 సర్టిఫికెట్లు జారీ చేసి రాష్ట్ర ప్రభుత్వం



సరికొత్త రికార్డు సృష్టించింది!లి గతంలో ఏ ప్రభుత్వమూ ప్రయత్నించని, సాధించని ఘనతను మన వైఎస్సార్ సీపీ ప్రభుత్వం సాధిచింది.ఇక జగనన్న సురక్ష అమలు తీరు గురించి ప్రతి రోజూ నమోదవుతున్న రికార్డు గణాంకాలే మాట్లాడుతున్నాయి. జగనన్న సురక్ష కార్యక్రమ అమలులో నిమగ్నమైన యంత్రాంగం అసమానమన రీతిలో విధులు నిర్వర్తించి ఆదర్శంగా నిలుస్తోంది.జగనన్న సురక్ష తరహా కార్యక్రమాలు ప్రజలకు సేవ చేయడంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ సంకల్పం, నిబద్ధత, అంకితభావం, సమర్థతను నిరూపించేందుకు ఉదహరణగా నిలుస్తున్నాయి.జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతం కావడానికి అవిశ్రాంతంగా పనిచేసిన లి1.69 లక్షల మంది వాలంటీర్ల భాగస్వామ్యమే కారణం.లి ఈ కార్యక్రమ నిర్వహణ కోసం జూలై 18 వరకు మొత్తం 13,304 మంది గ్రామ/వార్డు సచివాలయాల వాలంటీర్లు శిక్షణ పొందారు.ఈ భారీ విజయాన్ని సాధించిన లిఘనత ప్రతి గ్రామ వాలంటీర్ కు కూడా చెందుతుంది.లి ప్రజల్లో అవగాహనను పెంపొందించేందుకు వాలంటీర్లు అవిశ్రాంతంగా పనిచేస్తున్నారు. ఈ వాలంటీర్లు ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను ముందస్తుగా అడిగి తెలుసుకుని, క్యాంపు షెడ్యూల్ గురించి వారికి తెలియజేసి, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సేవలను వివరిస్తున్నారు.. జగనన్న సురక్ష ద్వారా రాష్ట్రంలో అర్హత ఉన్న ఏ ఒక్కరూ సంక్షేమ పథకాలు అందకుండా ఉండరాదన్న మహోన్నత లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం జగనన్న ప్రభుత్వ నిబద్ధతకు ఉదాహరణగా నిలిచింది. లిజగనన్న ‘చెప్పాడంటే – చేస్తాడంతే’ అని నమ్ముతున్న మా ప్రభుత్వ రిపోర్ట్ కార్డ్‌కి జగనన్న సురక్షతో మరో ఘనతలి జోడించినట్లైంది.

## "ఓజి" కోసం పవన్ ఈ సాలిడ్ లుక్ రెడీ చేస్తాడా?




ప్రస్తుతం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా పలు సాలిడ్ చిత్రాలు చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. మరి ఈ చిత్రాల్లో అయితే జెట్ స్పీడ్ లో షూటింగ్ కంప్లీట్ చేసుకుంటున్న సాలిడ్ యాక్షన్ డ్రామా "ఓజి" కూడా ఒకటి కాగా ఈ చిత్రాన్ని యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు సుజీత్ తెరకెక్కిస్తున్నాడు. అయితే ఈ సినిమాలో పవన్ కళ్యాణ్ లుక్స్ పై ఇది వరకే సాలిడ్ బజ్ అయితే వచ్చింది. పవన్ ఈ చిత్రంలో మొత్తం మూడు టైం లైన్స్ లో కనిపిస్తాడని టాక్ ఉంది. అయితే లేటెస్ట్ గా పవన్ ని ఫ్యాన్స్ ఎక్కువగా చూడాలి అనుకుంటున్నా ఫుల్ గడ్డం లుక్ లో కూడా ఓజి లో పవన్ కనిపించనున్నాడని తెలుస్తుంది. "వకీల్ సాబ్" చిత్రంలో కొంత నిడివి వరకు ఈ లుక్ లో కనిపించిన పవన్ ఫ్యాన్స్ కి ట్రీట్ ఇచ్చాడు. దీనితో పవన్ నుంచి మరో సినిమా ఈ సాలిడ్ లుక్ లో చూడాలి అని ఫ్యాన్స్ చాలా మంది అనుకున్నారు. అయితే ఇది ఇప్పుడు ఈ భారీ చిత్రంలో చూడొచ్చని తెలుస్తుంది. మరి దీనిపై మరింత క్లారిటీ రావాల్సి ఉంది.

## భగవంత్ కేసరి ఆ సినిమాను దించేస్తున్నారా..?



నందమూరి బాలకృష్ణ లీడ్ రోల్ లో అనీల్ రావిపుడి డైరెక్షన్ లో వస్తున్న సినిమా భగవంత్ కేసరి. షైన్ స్క్రీన్స్ బ్యానర్ లో సాహు గారపాటి హరీష్ పెద్ది ఈ సినిమా నిర్మిస్తున్నారు. సినిమాలో కాజల్ అగర్వాల్, శ్రీ లీల నటిస్తున్నారు. రీసెంట్ గా వచ్చిన టీజర్ సినిమాపై అంచనాలు పెంచగా సినిమా నెక్స్ట్ లెవెల్ లో ఉండబోతుందని అర్ధమవుతుంది. దసరా కానుకగా భగవంత్ కేసరి రిలీజ్ ఉంటుందని తెలుస్తుండగా ఈ సినిమా గురించి ఒక న్యూస్ వైరల్ గా మారింది. భగవంత్ కేసరి సినిమా ఒక బాలీవుడ్ సినిమా స్పూర్తిగా తీస్తున్నారన్న టాక్ తెర మీదకు వచ్చింది. ? బాలీవుడ్ లో 1992 లో వచ్చిన ఖుదా గవా సినిమాకు భగవంత్ కేసరికి దగ్గర పోలికలు ఉన్నట్టుగా చెప్పుకుంటున్నారు. ప్రేయసికి ఇచ్చిన మాట కోసం శత్రువుని చంపుతాడు హీరో అమితాబ్ బచ్చన్. ఈ టైం లో స్నేహితుడి కోసం జైలుకి వెళ్లాల్సి వస్తుంది. మరోపక్క ఇతనెవరో తెలియకుండా మరో చోట కూతురు పెరిగి పెద్దది అవుతుంది. సో ఈ కథకు బాలకృష్ణ భగవంత్ కేసరికి చాలా దగ్గరగా ఉంటుందని తెలుస్తుంది. ఖుదా గవా సినిమాలో నాగార్జున కూడా నటించారు. అందులో శ్రీదేవి ఫీమేల్ లీడ్ గా నటించింది. ఇక ఈ సినిమాలో కాజల్ హీరోయిన్ గా నటిస్తుండగా శ్రీ లీల బాలయ్య కూతురిగా నటిస్తుందని టాక్. మొత్తానికి బాలీవుడ్ సినిమాకు స్పూర్తిగా భగవంత్ కేసరి సినిమా వస్తుందని వస్తున్న ఈ వార్తలు నిజమా కాదా అన్నది సినిమా వస్తే తెలుస్తుంది. అఖండ, వీర సింహా రెడ్డి సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ హిట్లు అందుకున్న బాలయ్య బాబు భగవంత్ కేసరితో హ్యాట్రిక్ హిట్ కొట్టాలని చూస్తున్నాడు. సంక్రాంతికి వీర సింహంగా హిట్ కొట్టిన బాలకృష్ణ దసరాతో మరో బ్లాక్ బస్టర్ హిట్ అందుకోవాలని చూస్తున్నాడు. పటాస్ టు ఎఫ్3 వరుస సక్సెస్ లతో దూసుకెళ్తున్న డైరెక్టర్ అనీల్ రావిపుడి భగవంత్ కేసరితో మరో బ్లాక్ బస్టర్ టార్గెట్ పెట్టుకున్నాడు.

## కమల్ హాసన్ అంటే ఆ మాత్రం ఉంటది..

# బచ్చన్ సాబ్ ఫిదా



ప్రభాస్ చేస్తున్న మరో పాన్ ఇండియా చిత్రం ప్రాజెక్ట్ కె. నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది. దాదాపు రూ. 500కోట్ల బడ్జెట్ తో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. వైజయంతి బ్యానర్ పై ఈ మూవీ తెరకెక్కిస్తున్నారు. ప్రాజెక్ట్ కె సినిమా అంతర్జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకమైన 'శాన్ డియాగో కామిక్ కాన్' ఈవెంట్లో పాల్గొనే అవకాశం దక్కింది. ఈ ఈవెంట్ చాలా గ్రాండ్ గా జరిగింది. ఈ సినిమాకి సినిమా కల్కి 2898 ఏడీ అనే నామకరణం చేశారు. ఈ ఈవెంట్ లో ప్రభాస్, డైరెక్టర్ నాగ్ అశ్విన్, కమల్ హాసన్ వంటి వారు పాల్గొన్నారు. అయితే, ఈ ఈవెంట్ కి అమితాబ్ హాజరుకాలేదు. కానీ, ఆన్ లైన్ లో హాజరయ్యారు. ఈ సందర్భంగా అమితాబ్, కమల్ హాసన్ పై ప్రశంసల వర్షం కురిపించారు. ముందుగా, కమల్ మాట్లాడుతూ, అమితాబచ్చన్ చాలా ఎనర్జీగా ఈ మూవీలో నటించారని పేర్కొన్నారు. దానికి వెంటనే అమితాబచ్చన్ స్పందించారు. కమల్ నువ్వు అంత చాలా సింపుల్ గా ఉండకు, నువ్వు అంతకంటే గొప్ప నటుడివి అంటూ ప్రశంసలు కురిపించారు. కమల్ ప్రతి సినిమా రియాల్టీగా ఉంటుందని, ప్రతి సినిమాకి చాలా ఎఫర్ట్ పెడతాడని ప్రశంసించారు. కమల్ పోషించిన పాత్రలు అద్భుతంగా ఉంటాయన్నారు. అతడు ఉన్న సినిమాలో నటించడం గౌరవంగా ఉందని బిగ్ బి పేర్కొన్నారు. తామిద్దరం గతంలో కూడా ఓ సినిమా చేశామని, కానీ ఇది చాలా స్పెషల్ అని పేర్కొన్నారు. అమితాబ్ ప్రశంసలకు కమల్ మనస్ఫూర్తిగా నవ్వుతూ స్పందించారు. షోలే సినిమాకు తాను అసిస్టెంట్ డైరెక్టర్ గా పనిచేశాను అని చెప్పారు. ఆ సినిమా చూసిన తర్వాత తాను అసలు నిద్రపోలేదు అని చెప్పారు. ఓ గొప్ప ఫిల్మ్ మేకర్ తో కలిసి పని చేసే అవకాశం తనకు దక్కిందన్నారు. ఓ టెక్నీషియన్ గా ఆ రోజు రాత్రి తాను అసలు నిద్రపోలేదన్నారు. అమిత్ జీ అలాంటి ఎన్నో సినిమాలు చేశారని. తన సినిమాల గురించి ఆయన చెప్పడం తనకు చాలా గొప్పగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా, ఈ మూవీ లో ప్రభాస్ ఫస్ట్ లుక్ ని విడుదల చేసినప్పుడు చాలా విమర్శలు వచ్చాయి. విపరీతంగా ట్రోల్ చేశారు. కానీ, ఒక్కసారి మూవీ గ్లింప్స్ చూసిన తర్వాత అందరూ నోరెళ్లపెట్టారు. సూపర్ అంటూ ప్రశంసిస్తున్నారు.

## ఫ్యాన్స్ కి ఓ రేంజ్ ట్రీట్ ఇస్తున్న ప్రభాస్ ఇంటెన్స్ లుక్స్.!



యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ చిత్రాల్లో బిగ్గెస్ట్ ప్రాజెక్ట్ చిత్రం "కల్కి 2898" ని అయితే మేకర్స్ హాలీవుడ్ ఈవెంట్ లో అయితే అనౌన్స్ చేసి ఫస్ట్ గ్లింప్స్ ని రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. మరి ఈ భారీ చిత్రం నుంచి అయితే మేకర్స్ ఓ రేంజ్ లో విజువల్స్ ని ప్రెజెంట్ చేయగా దర్శకుడు ప్రభాస్ ని ప్రెజెంట్ చేసిన విధానం కూడా అమితంగా ఇంప్రెసివ్ చేసేలా ఉందని చెప్పాలి.అయితే ఈ గ్లింప్స్ లో ఎక్స్ లెంట్ థీమ్ అండ్ డీటెయిల్స్ తో పాటుగా ప్రభాస్ ఇంటెన్స్ లుక్స్ కూడా ఫ్యాన్స్ కి మాత్రం ఓ రేంజ్ లో ట్రీట్ ని ఇస్తున్నాయి. మెయిన్ గా కొన్ని పర్టిక్యులర్ షాట్స్ అయితే ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా కూడా మారాయి. ఆ లాంగ్ హెయిర్ సహా తన సూపర్ హీరో సూట్ లో కొన్ని విజువల్స్ లో ప్రభాస్ వింటేజ్ లుక్స్ లో కనిపిస్తున్నాడు. ఇక లాస్ట్ లో ఓ షాట్ అయితే బాహుబలి టైం లో చూసిన ప్రభాస్ కూడా గుర్తురాక మానడు. దీనితో అయితే ఫ్యాన్స్ కి ఫుల్ మీల్స్ ఈ సినిమాతో దక్కేలా ఉన్నాయని చెప్పాలి.

## ఓటిటి డేట్ ఫిక్స్ చేసుకున్న "సామజవరగమన"



యంగ్ అండ్ ప్రామిసింగ్ హీరో శ్రీవిష్ణు హీరోగా రెబా మోనికా హీరోయిన్ గా దర్శకుడు రామ్ అబ్బరాజు తెరకెక్కించిన లేటెస్ట్ సాలిడ్ ఫ్యామిలీ కామెడీ ఎంటర్టైనర్ చిత్రం "సామజవరగమన". మరి శ్రీవిష్ణు కెరీర్ లోనే పెద్ద హిట్ గా నిలిచిన ఈ చిత్రం తెలుగు స్టేట్స్ సహా యూఎస్ లో కూడా సెన్సేషనల్ రన్ ని అయితే నమోదు చేసింది. ఇక థియేటర్స్ లో ఆల్ మోస్ట్ రన్ ని కంప్లీట్ చేసుకుంటున్న ఈ చిత్రం ఇప్పుడు ఓటిటి వీక్షకులని అలరించేందుకు సిద్ధం అయ్యింది. ఈ చిత్రం స్ట్రీమింగ్ హక్కులు "ఆహా" వారు సొంతం చేసుకోగా ఇప్పుడు ఆహా వారు అయితే ఈ చిత్రం స్ట్రీమింగ్ డేట్ ని లాక్ చేశారు. మరి ఈ చిత్రం ఈ జూలై 28 నుంచి స్ట్రీమింగ్ కి రాబోతున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు. మరి ఈ సినిమా ఓటిటి రిలీజ్ కోసం వెయిట్ చేస్తున్నవారికి ఇది గుడ్ న్యూస్ అని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి హాస్య మూవీస్ వారు నిర్మాణం వహించగా ఏకే ఎంటర్టైన్మెంట్స్ సమర్పణలో అయితే సినిమా రిలీజ్ అయ్యింది.

## నో అంటే నో.. విశ్వక్ కౌంటర్ బేబీ గురించేనా?




తాజాగా, మరోసారి అలాంటి ట్వీటే చేశాడు. అయితే, ఆ ట్వీట్ దేని గురించా అనే చర్చ ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది. టాలెంటెడ్ యంగ్ హీరోల్లో విశ్వక్ సేన్ కూడా ఒకరు. కేవలం హీరోగా నటించడమే కాదు, డైరెక్షన్ బాధ్యతలు కూడా పూర్తిగా నిర్వహించగల సత్తా ఉన్నోడు. తాను నటించిన రెండు సినిమాలకు ఆయనే స్వయంగా డైరెక్షన్ చేసి వ్వా అనిపించుకున్నాడు. ఆ రెండు సినిమాలు అనుకున్నంత హిట్ కాకపోయినా, ఆయనలోని డైరెక్టర్ మాత్రం అందరికీ నచ్చేశాడు. ఇటీవల దాస్ కా దమ్కీ తో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. అందులో డ్యూయల్ రోల్ లో అదరగొట్టాడు. ముఖ్యంగా నెగిటివ్ రోల్ లో ఆయన పాత్రకు మంచి మార్కులు పడ్డాయి. ప్రస్తుతం విశ్వక్ చేతిలో రెండు, మూడు సినిమాలు కూడా ఉన్నాయి. విశ్వక్ కేవలం సినిమాలతోనే కాదు, సోషల్ మీడియాలో ట్వీట్స్ చేస్తూ కూడా తరచూ వార్తల్లో నిలుస్తూ ఉంటాడు. తనకు నచ్చిన విషయాలు, నచ్చని విషయాలతో పాటు, తనను ఎవరైనా ఏదైనా అంటే వెంటనే ఫాట్ మని కొట్టినట్లుగా ట్వీట్స్ చేస్తూ ఉంటాడు. తాజాగా, మరోసారి అలాంటి ట్వీటే చేశాడు. అయితే, ఆ ట్వీట్ దేని గురించా అనే చర్చ ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది. ఇంతకీ ఆయన చేసిన ట్వీట్ ఏంటంటే, 'నో అంటే నో అనేది మగవాళ్లకు కూడా వర్తిస్తుంది. అందుకే ప్రశాంతంగా, కూల్ గా ఉండండి. ప్రశాంతతను పంచండి. రిలాక్స్ అవ్వండి' అంటూ ట్వీట్ చేశాడు. అసలు విశ్వక్ ఈ ట్వీట్ ఎందుకు చేశాడా అని ఫ్యాన్స్ నెట్టింట చర్చించడం మొదలుపెట్టారు. అసలు ఏదీ లేకుండా, ఆయన ఈ ట్వీట్ చేయడు కదా, ఏం జరిగి ఉంటుందా అని ఆరా తీస్తున్నారు. ఈ క్రమంలో ఓ వార్త వెలుగులోకి వచ్చింది. ఏంటంటే, ఇటీవల బేబీ సినిమా విడుదలై, సూపర్ హిట్ అయిన విషయం తెలిసిందే. ఈ మూవీ సక్సెస్ మీట్ లో డైరెక్టర్ సాయి రాజేష్ ఓ మాట అన్నారు. తాను హృదయ కాలేయం సినిమా తీసిన డైరెక్టర్ ని అని, తనతో సినిమా చేయడానికి ఓ హీరో నిరాకరించాడు అంటూ కామెంట్ చేశాడు. కనీసం కథ కూడా వినలేదు అని ఆయన వాపోయారు. ఎవరబ్బా ఆ హీరో అనే చర్చ ఓ వైపు జరుగుతుండగా, అంతలో విశ్వక్ నుంచి ఓ ట్వీట్ వచ్చింది. ఇంకేముంది, ఆ మూవీని రిజెక్ట్ చేసింది విశ్వక్ సేన్ అని, డైరెక్టర్ అన్నది ఆయనేనని అందుకే, ఇప్పుడు విశ్వక్ ఇలాంటి ట్వీట్ చేశాడు అంటూ నెటిజన్లు ఓ కన్క్లూజన్ కి వస్తున్నారు. మరి అందులో నిజం ఎంతవరకు ఉన్నది అన్న విషయం మాత్రం తెలియాల్సి ఉంది. ఎవరో ఒకరు ఈ విషయం పై మాట్లాడి క్లారిటీ ఇస్తే గానీ ఈ చర్చకి పులిస్టాప్ పడదు.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.